## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:207 | శనివారం ఫిబ్రవరి 21, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ
- ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి




గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు.

మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చుకోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్,

పేజి 2లో

## 'సర్' విధుల్లో జ్యుడిషియల్ అధికారులు..

## సుప్రీం అసాధారణ నిర్ణయం



మిగతాది 2లో

## జీవన్‌రెడ్డికి తగిన గౌరవమివ్వండి: జగ్గారెడ్డి

హైదరాబాద్:



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చే విధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా.

2లో..

## హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్



- వాస్తవాలకు దగ్గరగా నిధుల కేటాయింపు
- అధికారంలోకి వచ్చి 800 రోజులైనా దిక్కులేదు
- ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2లో

# పోలీస్ క్రీడలు

## ప్రారంభించిన మంత్రి అనిత

### పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి




అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

# అమరావతి క్వాంటం వ్యాలీగా అభివృద్ధికి అడుగులు

- ఆంధ్రప్రదేశ్ లో ఏఐ, క్వాంటం ఎకో సిస్టం కోసం ఏడు కీలక ఒప్పందాలు
- నైపుణ్య శిక్షణ, మౌలిక సదుపాయాలపై ఒప్పందాలు
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో ఎంఓయులు
- లక్ష మంది యువతకు ఐబీఎం ద్వారా సాంకేతిక శిక్షణ
- అమరావతిలో ఏఐ, క్వాంటం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
- దక్షిణ భారతదేశంలోనే తొలి ఏఐ క్వాంటం యూనివర్సిటీ




ఆంధ్రప్రదేశ్ ను భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ఛాంపియన్ గా నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిని క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగాయి. ఏపీలో క్వాంటం, ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన దిశగా ఇవి ఉపయోగపడనున్నాయి. అమరావతిలోని క్వాంటం వ్యాలీకి అంతర్జాతీయ గుర్తింపు తేవడానికి, ఎకో సిస్టం పెంపొందించడానికి ఈ ఒప్పందాలు బాటలు వేయనున్నాయి. క్వాంటం,

మిగతాది 2లో

## స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

- ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు
- ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి




స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి,


2లో

## కర్రెగుట్టలో పేలిన మందుపాతర.. !

ములుగు:

మావోయిస్టుల వేరివేతలో భాగంగా కగార్ ఆపరేషన్-2 చేపట్టిన సీఆర్పీఎఫ్‌కు భారీ ప్రమాదం తప్పింది. కర్రెగుట్టలో కగార్-2 ఆపరేషన్‌లో భాగంగా మందుపాతర పేలింది. కర్రెగుట్టలో అమర్చిఉన్న మందుపాతరపై ఓ జవాన్ కాలి వేయడంతో అది ఒక్కసారిగా పేలింది. దాంతో తీవ్ర గాయాలైన జవాన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

2లో..



## కవిత కొత్త పార్టీ పేరు ఇదే..?

### పసుపు, ఎరుపు రంగులతో పార్టీ జెండా?



మిగతాది 2లో

### కాగడా లేదా కళ్లజోడు గుర్తుపై ఫోకస్

ఈ ఏడాది మేలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. మే మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీ పేరు ప్రకటిస్తామని,

## రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు

### ఎక్స్ వేదికగా హరీష్ రావు పోస్ట్



మిగతాది 2లో

## గ్రామాల అభివృద్ధికి కూటం ప్రభుత్వం కృషి

## -కొమరా వెంకట నరసయ్య





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి20:**
రాష్ట్రంలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి కూ టమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. అందులో భాగంగా శుక్రవారం
రాజంపేట నియోజవర్గం పరిధిలోని సిద్ధవటం మండలంలోని మారుమూల గ్రామమైన కడపా యపల్లె గ్రామం సమీపంలోని మారుమూల గ్రామానికి 60 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులను, మంజూరు చేయించిన రాజంపేట నియోజవర్గ సమన్వయ కర్త ఎల్లటూరు శ్రీనివాసరాజు అభినందనీయుడని రాష్ట్ర మజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. కడపా య పల్లి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు శ్రీనివాసరాజు నిధులు మంజూరు చేయించడం పట్ల ఈ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరాజు మాట్లాడుతూ మారుమూల గ్రామాలను దత్తత తీసుకునే కార్యక్రమంలో భాగంగా సిద్దోటం మండలంలోని ఈ గ్రామాన్ని కూడా తాము సందర్శించి ప్రజల సౌకర్యం కోసం అరవై లక్షల రూపాయలను కూటమి ప్రభుత్వం నుండి మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ గ్రామం వరదల సమయంలో పెన్నా నదికి వచ్చే నీటి ఉధృతి కారణంగా భూములు కోతకు గురికావడం చాలా బాధాకరమని ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీ పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామం చెందిన పలువురు ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య పామూరు సుబ్రమణ్యం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని, స్వేచ్ఛా సమానత్వాలను సాధించే వరకు పోరాడుదాం : షేక్ హుస్సేన్

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, ఫిబ్రవరి 20 ;**
సంపద పంపిణీలో సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని సాధిద్దామని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ పిలుపునిచ్చారు.






శుక్రవారం నరసరావుపేట పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సామాజిక న్యాయ సదస్సు లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం నేడు పాలకుల కార్పోరేట్ అనుకూల విధానాల వల్ల ప్రమాదంలో పడ్డాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ పార్లమెంటులో 407 మంది సభ్యుల బలం బిజెపికి ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ గత ఎన్నికలలో బిజెపి పార్టీ ప్రచారానికి ఒడిగట్టిందని. దేశంలో నేటిని కుల మత లింగ వివక్షలతో ప్రజల మధ్య వివక్ష తీసుకువచ్చి మత ప్రాతిపదికన అధికారాన్ని కొనసాగించు కుంటున్నారని మోడీ అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలను సంస్థలను పాలకుల చేతిలోకి తీసుకొని నియంతృత్వ పోకడలతో గుత్తాధిపత్యం చాలా యిస్తున్నారని దేశంలో ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, న్యాయ సంపద పంపిణీలో సమానత్వం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేస్తున్నదన్నారు.వివక్షకు గురవుతున్న వారికి సామాజిక న్యాయ ఆర్థిక న్యాయం సాధించడం కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఐ కోరుతుందన్నారు. దేశ సంపదలో 46% కేవలం ఒక శాతం మంది దగ్గర ఉంది. 10 శాతం మంది దగ్గర ఉన్న 75 శాతం దేశ సంపద కుబేరులు దగ్గర దాచుకొని ఉన్నారని, కార్పొరేట్ ప్రభుత్వం కార్పోరేట్ పన్ను 35% నుండి 22 శాతానికి తగ్గించారని సంపద పన్ను, వారసత్వ పన్ను, చట్టాలను ఈ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని. నిరుపేదలైన ప్రజలకు మాత్రం ఎలాంటి పథకాలు ఇవ్వకుండా, నిరుద్యోగ యువత యువకులకు ఉపాధి చూపించకుండా రోడ్డున పడేసిన ప్రభుత్వం బిజెపి అని అన్నారు. కష్టజీవులకు గ్రామీణ పేదలకు ఎంతో తోడ్పాటు ఇచ్చే మహాత్మా గాంధీ గ్రామీణ హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు,వైయఫ్ జిల్లా అధ్యక్షులు యం. సుబ్బారావు లు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు చదువుకోవడానికి నిధులు ఇవ్వకుండా బిజెపి అధికారంలో లేని ప్రాంతాల్లో ఆర్థిక వనరులు సమకూర్చకుండా వివక్ష చూపిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘ్ పరివార్, బిజెపి శక్తుల రాజ్యాంగ విచ్ఛిన్న చర్యలని వ్యతిరేకిస్తూ సంపద పంపిణీతో సామాజిక న్యాయం సాధిద్దాం అని వారు అన్నారు. ఈనాడు దేశవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలు సంపద పంపిణీ సామాజిక సాంఘిక ఆర్థిక రాజకీయాలలో జరుగుతున్న పెను అవకతవకలపై సిపిఐ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు దళిత బలహీన వర్గాలను ప్రజాసంఘాలను సమైక్యపరిచి దేశవ్యాప్తంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుందని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహంకాళి సుబ్బారావు, షేక్ సుభాని, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల, నరసరావుపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి షేక్ సైదా, సిపిఐ నాయకులు వందనం, మల్లికార్జున, మరియ బాబు, మస్తాన్, చౌటిపల్లి నాగేశ్వరావు, ఎల్ శ్రీనివాసరావు, అంజిరెడ్డి, సైదారావు, యు.రాజు, సిహెచ్. నాగేశ్వరరావు, కొయ శీను, గిరిజన సమాఖ్య నాయకులు శ్రీను నాయక్, రాంబాబు నాయక్, బాలయ్య, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టలో పేలినుందుపాతర..!

మొదటిపేజీ తరువాయి
గాయపడ్డ జవాన్‌ను హెలికాప్టర్‌లో హుటాహుటీనా ఆస్పత్రికి తరలించారు.
సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా మందుపాతర పేలింది. ఈ ఘటనలో 39 బెటాలియన్‌కు చెందిన జవాన్ గాయపడ్డారు. గాయపడ్డ జవాన్‌ను నవజీత్ పటాకుగా గుర్తించారు. ఈరోజు(గురువారం, ఫిబ్రవరి 20వ తేదీ) ఉదయం నుంచి 11 ఐఈడీ(మందుపాతరలు) లను గుర్తించి నిర్వీర్యం చేశాయి సీఆర్పీఎఫ్ బృందాలు.
కాగా, తెలంగాణ--ఛత్తీస్‌గడ్ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో నిన్న(గురువారం, ఫిబ్రవరి 19వ తేదీ)భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అగ్రనేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఐదుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా, అందులో కీలక నేతలు ఉన్నట్లు సమాచారం. మృతిచెందిన వారిలో అగ్రనేత దేవ్‌జీ ఉన్నట్లు తెలుస్తోంది.
కర్రెగుట్టలో ఆపరేషన్-2లో భాగంగా 5 వేల మంది సీఆర్‌పీఎఫ్ బలగాలతో కూంబింగ్ చేపట్టారు. మావోయిస్ట్ అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్-2 కగార్ సాగుతోంది. మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, సోది కోసం కూంబింగ్ చేపట్టగా.. మరో వైపు లొంగుబాటుకు అగ్రనేతలు సిద్ధమవుతున్నారు. ఇంకా 40 రోజులే ఆపరేషన్ కగార్ డెడ్‌లైన్ మిగిలి ఉంది.

## జీవన్‌రెడ్డికి తగిన గౌరవమివ్వండి: జగ్గారెడ్డి

మొదటిపేజీ తరువాయి
జీవన్ రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీ లోనే ఉన్నాడు. రాజకీయంగా జీవన్ రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్‌తోనే ఉన్నారు. కష్ట కాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా కాంగ్రెస్ పెద్దలు చొరవ చూపాలి. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు.
ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో, జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఫుడ్ పాయిజన్ అయిందని జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

మొదటిపేజీ తరువాయి
తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం
చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

మొదటిపేజీ తరువాయి
సిద్దిపేట,: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం



మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను
కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

మొదటిపేజీ తరువాయి
ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## అమరావతి క్వాంటం వ్యాలీగా అభివృద్ధికి అడుగులు

మొదటిపేజీ తరువాయి
ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది చివరి నాటికి అమరావతిలో దీనిని ఏర్పాటు చేయనున్నారు. ఐబీఎంతో జరిగిన ఒప్పందం ద్వారా లక్ష మంది యువతకు క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో శిక్షణ ఇవ్వనున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ సహకారంతో దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీని స్థాపించనున్నారు. దీనికి అవసరమైన భూమి, హార్డ్‌వేర్ ను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చగా, కేంద్రం నిధులు కేటాయిస్తుంది.
రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్ నిర్మాణం కోసం భారత్ జెన్, నెక్స్ జెన్, ఐబీఎంతో ఒప్పందం కుదిరింది. ఇది 22 భారతీయ భాషలను అనుసంధానించే ప్లాట్‌ఫామ్‌గా పనిచేస్తుంది. కాలిబో ఏఐ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా 50 ఉన్నత విద్యా సంస్థల్లో ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటు చేయనున్నారు.

## రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్,: రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన క్రమాన్ని తన పోస్టులో ఆయన వెల్లడించారు. 2014, ఫిబ్రవరి 20వ తేదీన తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం దక్కినట్లు చెప్పారు. శాంతియుతంగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమానికి సంకేత సూచకంగా బిల్లు పాసైనట్లు హరీశ్ రావు తన పోస్టులో పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనట్లు చెప్పారు. కేసీఆర్‌తో కలిసి విక్టరీ సంకేతం చేస్తున్న ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కొన్ని దశాబ్దాల త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం.. చివరకు కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు హరీశ్ తన ఎక్స్‌లో తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అన్నారు.

## కవిత కొత్త పార్టీ పేరు ఇదే..?

మొదటిపేజీ తరువాయి
పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని కూడా హింట్ ఇచ్చారామె. అంతేకాదు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని.. నా మొదటి ఛాయిస్ సిద్ధిపేట.. రెండో ఛాయిస్ బోధన్ అని కవిత చెప్పారు. ఈ క్రమంలో కవిత పార్టీ పేరు ఇదే అన్న ప్రచారం జరుగుతోంది. కవిత తన పార్టీ పేరును ఫ్రాజీ గా నిర్ణయించినట్లు తెలుస్తోంది.
తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నామకరణం చేసినట్లుగా సమాచారం. తన పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని చెప్పిన కవిత.. అన్నట్లుగానే ఇప్పుడున్న తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చేస్తూ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నిర్ణయించారని తెలుస్తోంది. కార్మిక దినోత్సవం రోజైన మే 1న పార్టీ ఆవిర్భావ ప్రకటన చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇక పసుపు, ఎరుపు రంగుల్లో పార్టీ జెండాను రూపొందిస్తున్నట్లు సమాచారం. గతంలో టీడీపీ వెంట బీసీ ఓటు బ్యాంక్ ఉండేది. ఆ ఓటు బ్యాంక్ ను తనవైపు తిప్పుకునేలా పసుపు టచ్ ఇస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో నడుస్తున్న చర్చ.ఇక పార్టీ గుర్తుగా కాగడా లేదా కళ్లజోడు గుర్తుపై కవిత ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేట, బోధన్.. ఈ రెండు చోట్ల నుంచి కవిత బరిలోకి దిగుతారనే టాక్ వినిపిస్తోంది.

## 'సర్' విధుల్లో జ్యుడిషియల్ అధికారులు.. సుప్రీం అసాధారణ నిర్ణయం

మొదటిపేజీ తరువాయి
పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య నిందల పర్వం కొనసాగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది దురదృష్టకర పరిణామమని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా అసాధారణ నిర్ణయం తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. ఈ ప్రక్రియలో సాయం చేసేందుకు జ్యుడిషియల్ అధికారులను నియమించాలని హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్ దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలను ఈ అధికారులు పరిశీలిస్తారని స్పష్టం చేసింది.
రాష్ట్రంలో కొనసాగుతున్న 'సర్' ప్రక్రియ పరిశీలనకు గ్రేడ్ ఏ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరును ప్రస్తావిస్తూ.. "రెండు రాజ్యాంగబద్ధ విభాగాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతుండటం దురదృష్టకర పరిణామం. ఇది వ్యవస్థల మధ్య అపనమ్మకాన్ని రుజువు చేస్తోంది. అభ్యంతరాల స్వీకరణ దశలో ఈ ప్రక్రియ ఆగిపోయింది" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే 'సర్' ప్రక్రియ కోసం జ్యుడిషియల్ అధికారులతోపాటు మాజీ న్యాయమూర్తుల సాయం తీసుకోవాలని, సంబంధిత అధికారులను నియమించుకోవాలంటూ కలకత్తా హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసింది.

## సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ యు డి ఐ డీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు .పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గం తోనే సుఖవంతమైన జీవితం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20**




మహబూబాబాద్ జిల్లా లో

రాజీమార్గం మరియు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ల వల్లనే మానవుడు సుఖవంతమైన జీవితం గడపగలుగుతాడని మహబూబాబాద్ మధ్యవర్తిత్వకేంద్ర న్యాయవాది వై చెన్న మల్లారెడ్డి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జె ఎన్ టి యు మహబూబాబాద్ ఇంజనీరింగ్ కళాశాల లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వ కేంద్ర న్యాయవాది విద్యార్థులకు కోర్టులలో కేసుల పరిష్కార ప్రక్రియ తదితరాలను వివరించారు. కోర్టు కేసులలో చిక్కుకున్న ఇరుపక్షాల వారికి అసలు నిజం ఏమిటో తెలుసునని, దానికి అనుగుణంగానే వారు రాజీమార్గంలో కేసును పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వ కేంద్రం వారికి సహాయపడుతుందన్నారు. మధ్యవర్తిత్వ కేంద్రంలోని సేవలు అన్ని పూర్తిగా ఉచితమేనన్నారు.కోర్టు కేసులలోనే కాకుండా నిజ జీవితంలో కూడా రాజీ ధోరణి మంచిదేనన్నారు.అంతేకాకుండా యువత తప్పు దారి పట్టడానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు, సరదా కోసమో , తక్షణ శక్తి ని పొందావచ్చనే అపోహాలో విద్యార్థులు మాదక ద్రవ్యాల ఉచ్చు లో చిక్కుకొవద్దన్నారు. డ్రగ్స్ సరఫరా నే కాదు వినియోగం కూడా కఠిన శిక్షలకు దారితీస్తాయన్నారు.అనంతరం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జాతీయ యువత రీల్ / లఘు చిత్రాల నిర్మాణ పోటీల గురించి వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించవలెనన్నారు. ఈ కార్యక్రమంలో లో కళాశాల ప్రిన్సిపల్ బలరాం నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు విలువలకు ప్రతీక యాసా జీవితం

**●యాసా వెంకట్ నారాయణ అంతిమయాత్రలో వివిధ పార్టీల నాయకుల నివాళి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20**



మహబూబాబాద్ జిల్లా లో

న్యూమోక్రసీ సీనియర్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాస వెంకట్ నారాయణ నిన్న అనారోగ్యంతో మరణించారు. ఆయన అంతిమయాత్ర స్వగ్రామమైన తాసిల్దార్ బంజర్ లో ఈరోజు జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, నున్న అప్పారావు తదితరులు ప్రసంగించారు. వెంకటనారాయణ గత నాలుగున్నర దశాబ్దాలుగా డోర్నకల్ కేంద్రంగా విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేశాడని, అనేక ఆటుపోట్లను నిర్బంధాన్ని ఎదుర్కొని చివరి శ్వాస దాకా కమ్యూనిస్టుగా నిలబడ్డాడని కొనియాడారు. భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలని నిలబెట్టాడని, ప్రజలకు పార్టీ కార్యకర్తలకు పెద్దదిక్కుగా వ్యవహరించాడని వారన్నారు. తాసిల్దార్ బంజర గ్రామాన్ని న్యూడెమోక్రసీ పార్టీకి కేంద్రంగా నిలబెట్టడంలో వెంకట్ నారాయణ పాత్ర ప్రధానమైనదని అన్నారు. ఆయన మరణం పార్టీకే కాకుండా ప్రజా ఉద్యమాలకు, ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని వక్తలు పేర్కొన్నారు. దేశంలో రోజురోజుకు తీవ్రతవారమవుతున్న నిర్బంధ కాండను ఐక్యంగా ఎదుర్కోవాలని అన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు దేశాన్ని ఫాసిజం వైపు తీసుకెళ్తున్న నియంత పాలన ఎదిరించడానికి ఐక్య ఉద్యమాలు నిర్మించాలని, నికార్సైన కమ్యూనిస్టుగా జీవించిన యాసా వెంకట్ నారాయణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టులు బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ శ్రేణులు బంధుమిత్రుల ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబా డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, ప్రగతి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకే పద్మ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు బండారి ఐలయ్య,హలావత్ లింగ్యా,తిరుపతమ్మ రాకేష్ గుజ్జు దేవేందర్ ఎస్.కె బాబు, బట్టు చైతన్య, బోనగిరి మధు,నాగు బండి భాస్కర్, వై ప్రకాష్ లక్ష్మీనారాయణ లతోపాటు మాస్ లైన్ నాయకులు ఆర్ శివలింగం సిపిఎం నాయకులు శెట్టి వెంకన్న,మైసా శ్రీనివాసులు వివిధ పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశంలో పాల్గోన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య





**●అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇంటి ద్వారా వారి సొంత ఇంటికలను సాకారం చేస్తాం-ఎమ్మెల్యే కనకయ్య .**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ఇందిరమ్మ ఇళ్ళు మంత్రి పొంగులేటి నాయకత్వంలో ఇంకా మూడు విడతలు ఇస్తాం అని,పేదలందరిని అదుకోవాలనే మంచి ఉద్ధేశంతో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.ఇల్లందు మండలం ఇందిరానగర్ గ్రామ పంచాయితి లో ప్రజా ప్రభుత్వం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశం కార్యక్రమానికి కుటుంబ సమేతంగా ముఖ్య అతిధిగా హాజరై లబ్ధాధారు పొలెబోయిన భాగ్యాలు కుటుంబ సభ్యులతో కలసి గృహ ప్రవేశం చేయించిన శాసన సభ్యులు కోరం కనకయ్య.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాయం లలిత భార్గవ్,మజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్,ఉప సర్పంచ్ ఆదిత్య,మడుగు సాంబమూర్తి,బండి ఆనంద్,ఈసంలక్ష్మణ్,రాకేష్,నవీన్,వికాస్,రాము,యల్లయ్య,మాజీ సర్పంచ్ కల్తీ పద్మ,గాలిపల్లి స్వరూప తదితరులు పాల్గోన్నారు.

## నిరుద్యోగ యువత కు ఐటిడిఏ పూర్తి సహకారం అందిస్తుంది...

**●అవసరం మేరకు పుస్తకాలు, గ్రంథాలయాల ఏర్పాటుకు సిద్ధం...**

**●భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



ఉత్సాహవంతులైన నిరుద్యోగులైన యువతి యువకులకు డీఎస్సీ, గ్రూప్ వన్ గ్రూప్ టు, ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కావలసిన మెటీరియల్, పుస్తకాలు మరియు ఆన్లైన్ క్లాసుల నిర్వహణకు ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతి యువకులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం నాడు కొత్తగూడెంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంను గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆహ్వానం మేరకు ఆయన సందర్శించి, గ్రంథాలయంలోని అన్ని గదులను పరిశీలించి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతి యువకులకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే యువతి యువకులు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదని, అవసరమైతే అనుభవజ్ఞుల సలహాలు సూచనలు తీసుకొని పరీక్షలకు ప్రిపేర్ కావాలని అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ఐటీడీఏ తరఫున అందిస్తానని అన్నారు. గిరిజన యువతి యువకులు ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మారుమూల మండలాలలో గ్రంథాలయంలు లేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రుగొండ, టేకులపల్లి, దమ్మపేట మండలాలలో తప్పనిసరిగా గ్రంథాలయం నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా సహకరించాలని గ్రంథాలయం చైర్మన్ వీరబాబు పిఓ దృష్టికి తీసుకురాగా ఆ మండలాలలో ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఖాళీగా ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని వెంటనే ప్రతిపాదనలు తనకు పంపించాలని, తప్పనిసరిగా ఆ మండలాలలో గ్రంథాలయం నిర్మాణం చేపట్టి పాఠకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీఈలు, ఏఈలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరస్తు శుభమస్తు కళ్యాణమస్తు





**●సర్వేజనా సుఖినోభవంతు.**

**●పాల్గుణ మాసంలోకి ప్రవేశించిన భద్రాద్రి గోదావరి (ఆదివారం) హారతి.**

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20**

**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

ఫిబ్రవరి 22 పంచమి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతిని జయప్రదం చేయండి.

గోదావరి హారతికి అందరికీ ఇదే మా ఆహ్వానంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గౌశ్రీశ్రీ శ్రీ. జితేష్ వి పాటిల్ గారి సత్సంకల్పంతో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల లో ప్రారంభమై భక్త మహాశయుల కోర్కె మేరకు భద్రాచలం దివ్య క్షేత్రంలో పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి పాల్గు ణమాసంలోకి ప్రవేశించి భక్తుల సంఖ్యను పెంచుతోంది. మాఘాది పంచకాలు విశేషమైన మాసములు. పాల్గుణ పౌర్ణమికి శ్రీరామచంద్రుని పెండ్లి కుమారునిగా అలంకరిస్తారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కూడా పాల్గు ణపౌర్ణమి నాడు నిర్వహిస్తారు. హోలీ పండుగ ఈరోజే జరుగుతుంది. పాల్గుణమాసంలో నిర్వహించు గృహప్రవేశం మొదలగు శుభకార్యాలలో పాలు పొంగిన విధంగా మీ కుటుంబాలు అభివృద్ధి చెందాలని కుటుంబ పెద్దలు ఆశీర్వదించడం ఆనవాయతీగా వస్తోంది.ఫిబ్రవరి 22వ తేదీపాల్గుణ శుద్ధ పంచమి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రి లో నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో పాల్గొని శ్రీరామా అనుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావజల రవికుమార్ గ్రామస్తులకు భక్తులకు విజ్ఞప్తి చేశారు. లోకాసమస్తా సుఖినోభవంతు

## బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేయడమే యూరియా యాప్ ముఖ్య ఉద్దేశం

**●హింగే శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 20 (జనసముద్రం)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ..

యూరియా సరఫరా విషయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌ను రాజకీయం చేయవద్దని హింగే శ్రీకాంత్ ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. వరుసగా ఎన్నికల్లో ఎదురైన ఓటములను జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ప్రతిపక్షాలు యూరియా యాప్‌ను సాకుగా ఉపయోగిస్తున్నాయని ఆయన ఆరోపించారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల ఫలితాలను అంగీకరించలేక కొంతమంది నాయకులు రైతుల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులో ఉందని, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేయడమే యాప్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. సాగు భూమి వివరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరిగే విధంగా యాప్‌ను రూపొందించారని తెలిపారు. రైతులు ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో యూరియా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించడం ద్వారా పారదర్శకత పెరిగిందన్నారు.కొంతమంది వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాలో యూరియా కొరత ఉందని తప్పుడు ప్రచారం చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.యాప్ వినియోగంపై అవగాహన లేని రైతులు రైతు వేదికల వద్ద ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చని సూచించారు. ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ ఆధారంగా రెండు నిమిషాల్లో నమోదు పూర్తి చేసి మరుసటి రోజే యూరియా అంద జేస్తున్నారని వివరించారు.

ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో ప్రచారం చేస్తున్న వారి మాటలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## 18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య గారిని యాదవ కుల సంఘం సభ్యులు శాలువా పూలమాలలకు ఘనంగా సన్మానించినారు

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**



హుజుర్నగర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిలర్లుగా విజయం సాధించిన యాదవ బంధుమిత్రులయిన జక్కుల మల్లయ్య యాదవ్ గారిని, కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ గారిని మోదాల కామేశ్వరి సైదులు యాదవ్ గారిని సూర్యాపేట జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్ గారు, పెద్ద గట్టు లింగమంతుల స్వామి చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ గారు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి తూము వెంకన్న యాదవ్ గారు, జిల్లా యాదవ సంఘం నాయకులు వేల్పుల లింగయ్య యాదవ్ గారు, కోడి లింగయ్య యాదవ్ గారు మరియు హుజూర్‌నగర్ మాజీ ఛైర్మన్ జక్కుల వెంకయ్య గారు, జక్కుల వీరయ్య గారు, జక్కుల శాంబయ్య గారు, జక్కుల జయరాం గారు, జక్కుల శ్రీను గారు,జక్కుల నాగరాజు గారు, జక్కుల నవీన్ గారు తధితరులు షాలువాలతో ఘనంగా సన్మానించినారు మరియు భవిష్యత్ లో యాదవులు ఐక్యతగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలని కాంక్షించినారు.

## ఇల్లందు డిఎస్పీగా నియమితులైన వెంకన్న బాబు..

**●ఎమ్మెల్యే కోరం కనకయ్య తో మర్యాదపూర్వక భేటీ...**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ఇల్లందు డిఎస్పి గా నియమితులైన వెంకన్న బాబు శుక్రవారం క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు పుష్పగుచ్ఛం అందచేసి మర్యాద పూర్వకంగా కలిసారు.అనంతరం ఇరువురు ఇల్లందు ప్రాంత శాంతిభద్రతలు పై చర్చించారు.



# ఎల్కతుర్తిలో బైకు దొంగల ముఠా అరెస్టు

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (జనసముద్రం)



ఎల్కతుర్తిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న బైక్ దొంగతనాలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేశారు. వారిలో ముగ్గురు మైనర్లు ఉన్నారు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితుల వద్ద నుంచి సుమారు రూ.4,69,000 విలువైన 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ కేసు వివరాలను వెల్లడించారు.పట్టుబడిన నిందితుల్లో షేక్ సల్మాన్ (19) కరీమాబాద్కు చెందినవాడు కాగా, భూక్య చందులాల్ (28) మహబూబాబాద్ జిల్లాకు చెందినవాడు. మరో ముగ్గురుమైనర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హనుమకొండలోని కాపువాడ, అలంకార్, రాయపుర ప్రాంతాల్లో నివసిస్తూ పరస్పరం స్నేహం ఏర్పరుచుకున్న వీరు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీలకు పాల్పడ్డారని తెలిపారు.పార్క్ చేసి హ్యాండిల్ లాక్ చేయని ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలతో పాటు కమిషనరేట్ పరిధిలో మొత్తం 14 వాహనాలను చోరీ చేసినట్లు విచారణలో తేలింది.ఎల్కతుర్తిలో నమోదైన రెండు కేసులపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించారు. ఈ ఉదయం ఎల్కతుర్తి వద్ద వాహన తనిఖీల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలను అంగీకరించారు. వారి సమాచారంతో హనుమకొండ రాయపుర ప్రాంతంలో దాచిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శంకర్, ఉబేదుల్లా, హెడ్ కానిస్టేబుల్ విటల్, పోలీస్ సిబ్బంది బక్కయ్య, అఖిల్, సుమన్, గణేష్, వికిల్, రంజిత్, స్వరూపలను ఉన్నతాధికారులుఅభినందించారు.ముగ్గురు మైనరు నిందితుల్లో ఒకరి తండ్రి పక్షవాతంతో మంచాన పడి ఉండగా, ఇద్దరి తండ్రులు మరణించారు. రోజు పొట్టకూటి కోసం వారి తల్లులు చెప్పుల షాపులు, ఇతర దుకాణాల్లో రోజువారీ కూలి పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్న వయసులోనే సరైన మార్గదర్శకం లేక, చెడు స్నేహితుల ప్రభావంతో జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.

## హుజూర్నగర్ మండల మాల మహానాడు ఆధ్వర్యంలో నూతనకౌన్సిలర్లకు ఘనంగా సన్మానం

జనసముద్రం న్యూస్ 20 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవి



హుజూర్నగర్ మండల మాల మహానాడు అధ్యక్షులు కామల్ల రాజా గారి ఆధ్వర్యంలో మాల కులానికి చెందిన కౌన్సిలర్లు అయినా దగ్గుపాటి కవిత బాబురావు బొల్లెద్దు ధనమ్మ జైలు నల్లగొండ సుజాత చంటి గార్లను శాలువలతో ఘనంగా సన్మానించి మాట్లాడుతూ మాలలంతా ఐక్యంగా ఉండి అన్ని రంగాలలో అభివృద్ధిఉండాలని ముఖ్యంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పిన జూశ్రీశ్రీఔఅఝుశ్రీ జూశీషవతీ అం్‌ష్ట్రవ ఝుర్‌వతీ నెవఎ అన్నట్లుగా రాజకీయ రంగంలో రాణించాలని కోరుకుంటూ ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మాల మహానాడు కో కన్వీనర్లు గొట్టేముక్కుల రాములు ఇట్టి మల్ల బెంజిమెన్ ఇట్టి మల్లా శ్రీను కోలాపొడి దయాకర్ జాతీయ మాల మహానాడు కమిటీ అధ్యక్షులు పోతుల జ్ఞానయ్య మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి మాల కుల పెద్దలు తుమ్మకమ్మ ప్రకాశం దాసరి రాములు దాసరి పున్నయ్య కోలపూడి కళ్యాణ్ పాలడుగు వెంకటేశ్వర్లు ఉండేటి కిషోర్ కోలా పూడి ప్రవీణ్ లక్కమల్ల రాములు ఇట్టి మల్ల విమన్ పాశం కోటమ్మ కోలాపుడి కమలాకర్ మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య పాశం నరసింహారావు జగన్ జెట్టి ప్రసాద్ బొల్లెద్దు వెంకటేశ్వర్లు ఉండేటి ప్రభువు తదితరులు పాల్గొన్నారు

## 23న జరిగే క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని పరిష్కారం చేయాలని

20 ఫిబ్రవరి జన సముద్రం సికింద్రాబాద్ న్యూస్



కోరుతున్నాం లేని పక్షంలో 24 తారీకు చలో సెక్రటేరియట్ ప్రోగ్రామ్ని తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాం

తెలంగాణ చిందించటానికి ఆర్టీసీ కార్మికులు అవసరం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఆర్టీసీ కార్మికులు ఈరోజు చేతులు సాపి అడుక్కోవాల్సినటువంటి పరిస్థితి వచ్చింది గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులపై కక్ష సాధింపులు చేయడం జరిగింది ఐదు సంవత్సరాలు ఆర్టీసీ కార్మికులు వైపు చూడలేదు 2019లో స్ట్రైక్ లో 38 మంది కార్మికులు అమరులైతే పట్టించుకోలేని టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులని ఇవన్నీ చూసిన గౌరవనీయులు శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారు ఆర్టీసీ కార్మికులకు లా పోరాటంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి గారు అప్పుడు హామీలు ఇవ్వడం జరిగింది హామీలను గౌరవించి కార్మికులు కాంగ్రెస్కి మద్దతు ఇవ్వడం ప్రచారం చేయడం జరిగింది కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు నడుస్తున్నప్పటికీ వారు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో కార్మికులకు ఒక్కటి కూడా ఇవ్వకపోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోవడం ఆపై కార్మికులపై పని భారం పెంచడం కిలోమీటర్లు పెంచడం 16000 మంది కార్మికులు రిటైర్మెంట్ అయితే నూతనంగా నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం ప్రైవేట్ పరం చేయము అని చెప్పి ఇప్పుడు కనుల ముంగట ప్రైవేట్ పరం జరుగుతుంటే కార్మిక వర్గం రగిలిపోతుంది హౌస్ సోర్సింగ్ కండక్టర్ డ్రైవర్ రిక్రూట్మెంట్ చేస్తూ ప్రవేట్ ఎలక్ట్రానిక్ బస్సులు రావడం బస్సు డిపోలను అని ఒప్పజెప్పడం కార్మికులకు యూనియన్ లని ఆకాంక్షల్ని ఎత్తివేస్తామని చెప్పడం ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పడం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలని ఇస్తామని చెప్పడం 2017 ప్లేస్ కి లేరియర్స్ 2021 పే స్కేల్ చేస్తామని చెప్పడం 2025 పే స్కేల్ సంవత్సరం పాటు లేట్ అవ్వడం రిటైర్మెంట్ అయిన కార్మికులకు బకాయిలు ఇవ్వకపోవడం మరీ దారుణం బ్లడ్ విన్నర్ స్కీమ్ లో రిక్రూట్మెంట్ చేసుకునేటువంటి పిల్లల్ని కన్సల్టెడ్ పే మీద 200600కే ఉద్యోగాలు చేయించడం జరుగుతుంది సుద్దాల సురేష్ ఆర్టీసీ జేఏసీ కోకన్వీనర్ ఆర్టిసి బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## దండేపల్లిలో విషాదం... యువకుడు మృతి

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (జనసముద్రం)



ఎల్కతుర్తి మండలం

దండేపల్లి గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కటుకూరి కిరణ్ (35) అనారోగ్యంతో మృతి చెందారు.స్థానికుల కథనం ప్రకారం, బుధవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో బీపీ ఒక్కసారిగా పెరగడంతో ఆయన కుప్పకూలారు. కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎం హాస్పిటల్కు తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ తీవ్ర రక్తపోటు కారణంగా బ్రెయిన్ డెడ్ అయ్యి కన్నుమూశారు.ఇంత చిన్న వయసులోనే రక్తపోటు కారణంగా మృతి చెందడం గ్రామస్తులను కలచివేసింది. కిరణ్ గ్రామంలో అందరితో మర్యాదగా మెలిగి, గౌరవంగా మాట్లాడే స్వభావం కలిగిన వ్యక్తిగా పేరుపొందినట్లు గ్రామస్థులు కంటతడి పెట్టారు.

మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద అకాల మరణంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడింది. ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్‌కు రజత పతకం

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (జనసముద్రం)



ఎల్కతుర్తి మండలం

వీరనారాయణపూర్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్ రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో ఆయన 60-65 కేజీల బాక్సింగ్ విభాగంలో రజత పతకాన్ని సాధించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన గడ్డం హరీష్ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని కఠిన పోటీలో రన్నరప్‌గా నిలిచి రజత పతకాన్ని అందుకున్నారు. ఆయన సాధించిన విజయంతో సహచర సిబ్బంది, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా అభినందిస్తూ, క్రీడల ద్వారా పోలీసులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గడ్డం హరీష్ చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ క్రమశిక్షణతో సాధన కొనసాగించారని ఆయన స్నేహితులు తెలిపారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపడం యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామానికి, కమిషనరేట్‌కు గౌరవం తీసుకొచ్చిన హరీష్‌కు మరింత విజయాలు సాధించాలని స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఓటర్లు మన పక్షానే నిలిచారు

**-కౌన్సిలర్ యన్నం కోటేశ్వరావు సన్మాన.. కార్యక్రమంలో సూర్యదేవర కోటేశ్వరరావు**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



మధిర : మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు మన పక్షానే నిలిచారని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు అన్నారు.గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మున్సిపల్ ఎన్నికల్లో ఎనిమిదో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించిన యన్నం కోటేశ్వరావుని సూర్యదేవర కోటేశ్వరరావు,చావా సత్యం శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సూర్యదేవర కోటేశ్వరరావు మాట్లాడుతూ,మున్సిపల్ వ్యాప్తంగా ఒక కౌన్సిలర్ మినహా, మిగిలిన 21 మంది కాంగ్రెస్ కుటమి కౌన్సిలర్ అభ్యర్థులే గెలవడం పార్టీకి మరింత నూతన ఉత్తేజ ఈ ఎన్నికలు తెచ్చాయి అన్నారు.

## కుర్మేడు మార్కండేయ కాలనీలో శివాలయ నిర్మాణానికి శ్రీకారం

చింతపల్లి ఫిబ్రవరి 20: జనసముద్రం న్యూస్ ప్రతినిది





చింతపల్లి మండలం పరిధిలోని కుర్మేడు గ్రామంలోని మార్కండేయ కాలనీలో శుక్రవారం శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు.వేద పండితులు మామిడి చెట్టు వీరయ్య ఆధ్వర్యంలో హోమం నిర్వహించి, మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గుర్రం తిరుమలేష్, గంజి రవి, పొగాకు సోమప్ప, చేపూరి సుదర్శన్, సాంబారు దేవేందర్, తీరందాసు శ్రీనివాస్, గంజి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, దేవాలయం నిర్మాణం గ్రామాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే బాలు నాయక్ , గ్రామ సర్పంచ్ కంబలపల్లి చెన్నమ్మ లాలయ్య, ఉపసర్పంచ్ అనంతుల పవన్, మాజీ ఎంపీటీసీ కుమ్మం శ్వేతా శ్రీశైలం గౌడ్ తదితరులు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మౌలాలి సర్కిల్ డీజీఎంగా విద్యాసాగర్ నియామకం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20



నూతన డీజీఎం గా విద్యాసాగర్ బాధ్యతలు స్వీకరణ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు ఎస్ డబ్ల్యూ మౌలాలి సర్కిల్ నూతన డిప్యూటీ జనరల్ మేనేజర్ డీజీఎం గా విద్యాసాగర్ గురువారం వాజపేయి నగర్‌లో బాధ్యతలు చేపట్టారు.

అనంతరం డిఫెన్స్ కాలనీలోని హెచ్ఎం డబ్ల్యూ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి హెచ్ఎండబ్ల్యూ మేనేజర్ నవీన్ తో పాటు తోటి కార్మికులు నూతన డీజీఎం విద్యాసాగర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ మౌలాలి సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, అధికారులు-సిబ్బంది సమన్వయంతో సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డి మల్ల నర్సయ్య





రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారువేములవాడ పట్టణంలో 14 19 వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు విప్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికర రాకేష్ కౌన్సిలర్లు తూము మధు అన్నారం శ్రీనివాస్ కుమ్మరి శిరీష శ్రీనివాస్ తోట రాజు కొండా శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్**

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులను శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 17న హైదరాబాద్ లోని దోమలగూడ లో ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ (జబొూచీ) విద్యార్థుల కోసం

# ట్రై కార్పొరేషన్ లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటో కార్మికులు సహకరించాలి : ట్రై కార్పొరేషన్ ల కమిషనర్లు

**- పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కార్మికులతో ప్రత్యేక సమావేశం**

**- స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలను ఓపిగ్గా విన్న కమిషనర్ లు**

**- కార్మికుల ఉద్యోగ భద్రతకు కమిషనర్ల హామీ**

**- ప్రమాద బీమా సౌకర్యం వర్తించేదుకు నిర్ణయం.**

**-రోజూ క్రమం తప్పకుండా ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరిస్తామని కమిషనర్ లకు కార్మికుల హామీ**




గ్రేటర్ హైదరాబాద్ సైబరాబాద్ మల్కాజిగిరి కార్పొరేషన్లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులు పూర్తి సహకారం అందించాలని ట్రై కార్పొరేషన్ల కమిషనర్ లు ఆర్ వి కర్ణన్, జి సృజన, టి వినయ్ కృష్ణారెడ్డి లు సంయుక్తంగా కోరారు.శుక్రవారం సాయంత్రం జీహెచ్ఎంసీ హెడ్ లో స్వచ్ఛ ఆటోల డ్రైవర్లు , కార్మికులతో ట్రై కార్పొరేషన్ ల కమిషనర్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.స్వచ్ఛ ఆటో టిప్పర్ పారిశుద్ధ్య కార్మికులుసమస్యలను, విజ్ఞప్తుల ను ఓపిగ్గా విన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ , సైబరాబాద్ , మల్కాజ్ గిరి కార్పొరేషన్ ల కమిషనర్ లు ఆర్ వి కర్ణన్, జి సృజన, టి వినయ్ కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ...క్యూర్ పరిధిలోని ట్రై కార్పొరేషన్ లలో సానిటేషన్ ను మరింత మెరుగుపరచాలని ఇటివలే స్పష్టం చేశారని అన్నారు. రోడ్లకు ఇరువైపుల, కాలనీలలో చెత్త కనిపించకూడదు అని ఆదేశించారని చెప్పారు. స్వచ్ఛ ఆటో కార్మికుల సహకారం లేకుండా ఇది సాధ్యం కాదనీ కమిషనర్ లు పేర్కొన్నారు.క్యూర్ పరిధిలోని ట్రై కార్పొరేషన్ పరిధిలో త్వరలో అమలు చేయనున్న100 రోజుల కార్యచరణలో ప్రణాళిక అమలులో కూడా సానిటేషన్ కు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు.సానిటేషన్ పై ఫోకస్ చేయాలంటే ప్రైమరీ కనెక్షన్ పై ఫోకస్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రైమరీ కలెక్షన్ పై ఫోకస్ చేయాలంటే స్వచ్ఛ ఆటో లపై ఫోకస్ చేయాలన్నారు. 100 రోజుల కార్యచరణ అమలుకు స్వచ్ఛ ఆటో కార్మికులు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ కోరారు. స్వచ్ఛ ఆటో కు కేటాయించిన ఏరియాలో రోజూ రెగ్యులర్ గా ప్రతి ఒక్క ఇంటి నుండి 100 శాతం చెత్త సేకరణ చేయాలన్నారు. స్వచ్ఛ ఆటో ల ద్వారా ప్రత్యేకించిన ఏరియాలో 100 శాతం ఇండ్ల నుంచి చెత్త సేకరణ జరిగేలా కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు పర్యవేక్షణ చేస్తారని కమిషనర్లు తెలిపారు. ఇూ అధికారుల నుంచి ఇబ్బందులు తలెత్తకుండా వీరు చూస్తారని చెప్పారు. చెత్త అన్ లోడింగ్ సమయంలో వెయిటింగ్ పీరియడ్ ను తగ్గిస్తామని స్పష్టం చేశారు. అనవసర వెయిటింగ్ లేకుండా చూసేందుకు

అవసరమైన చోట ఇంటర్మీడియట్ పోర్టబుల్ ట్రాన్స్ఫర్ పాయింట్లను ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగా విలీనమైన పుర పాలికల్లో మ్యాపింగ్ పూర్తి చేసి ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తామన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేసియా చెల్లిస్తామన్నారు. ఉద్యోగ భద్రతకు చర్యలు తీసుకుంటామన్నారు.ఏదేని కారణంతో స్వచ్ఛ ఆటో కార్మికులు విధులకు హాజరు కాలేని పక్షంలో తమ రాఖీూ లకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. తద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులు ట్రై కార్పొరేషన్లను పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ క్యూర్ ఏరియాను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడంలో పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా కమిషనర్ కోరారు. సమావేశం చివరలో రోజూ క్రమం తప్పకుండా ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరిస్తామని కమిషనర్ లకు కార్మికులు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సానిటేషన్ అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, రవి కిరణ్ యాదగిరిరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ లు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రకృతి మరియు సైన్స్ పై అవగాహన సదస్సు



గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం ప్రకృతిని, వైజ్ఞానిక దృక్పథాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే అంశాల పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకృతి ప్రజాకవి జయరాజు గారు, మరియు విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ గారు, గాయత్రి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ గారు, అమ్మ నేత్ర అవయవదాన ప్రోత్సాహక సంఘం నేత ఈశ్వర లింగం గారు పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథి జయరాజ్ గారు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడాలని ఈ భూమండలం మీద సకల జీవరాశి మనుగడ సాధించాలంటే గాలి నీరు అందరికీ అవసరమని అవి నేడు కలుషితమవుతున్నాయని మానవులు విచ్చలవిడిగా యంత్రాల వాడకం వల్ల,అనేక రకాల ఫ్యాక్టరీల వల్ల మరియు పంటలలో ఎరువులు మరియు రసాయనాలు వాడకం వల్ల, ప్లాస్టిక్ వినియోగం వల్ల, మానవుడు సృష్టించే వ్యర్ధాల వల్ల గాలి నీరు ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయని విద్యార్థులకు తెలియజేశారు. విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ గారు మాట్లాడుతూ సైన్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని మూఢనమ్మకాలను నమ్మవద్దని నేటి ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైన్స్ తో సహవాసం చేయాలని సూచించారు. అదేవిధంగా అమ్మ నేత్ర అవయవ దాన ప్రోత్సహక సంఘం నేత ఈశ్వర లింగం మాట్లాడుతూ నేత్రదానంతో కార్నియల్ అందులో జీవితాల్లో వెలుగులు నింపొచ్చని ,అవయవ దానంతో కొందరు అభాగ్యుల జీవితాలను కాపాడచ్చని, దేహదానంతో వైద్య విద్యార్థులకు పాఠాలను నేర్పరచని చర్మదానంతో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుద్దామని, కేశ దానంతో మహిళ క్యాన్సర్ రోగులకు భరోసా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాత్ర కోఆర్డినేటర్ టిపిటిఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఏ విజయ్ కుమార్ గారు,విజ్ఞాన్ దర్శిని రాష్ట్ర అధ్యక్షులు ఆదం రాజుగారు, విజ్ఞాన దర్శిని నాయకురాలు శోభారాణి గారు,విజ్ఞాన దర్శిని రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అలీ గారు,యువజన సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి సురేష్,గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ జే రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శుక్రవారం సభ ద్వారా ప్రజారోగ్య పర్యవేక్షణ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



శుక్రవారం సభల్లో అంగన్వాడి, వైద్య సిబ్బంది ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.చొప్పదండి మండలం చాకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ తల్లీపిల్లల ఆరోగ్యానికి, పోషణకు శుక్రవారం సభ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి సందేహాలు ఉన్నా శుక్రవారం సభలో ప్రభుత్వ వైద్యునికి తెలియజేయాలన్నారు. ప్రతినెలా అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గ్రామాల వారీగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన నివేదిక తెప్పించుకొని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.బరువు తక్కువగా ఉన్న శిశువుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అలాంటి పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను ఎన్ఆర్సి లో చికిత్స అందించి సాధారణ బరువు పెరిగేలా చూస్తున్నామని తెలిపారు.శుక్రవారం సభలో 95 శాతం మంది మహిళలు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారని, 245 మంది మహిళలకు రెండవ దఫా స్క్రీనింగ్ పూర్తయిందని, ఇది మంచి విషయమని అన్నారు. శుక్రవారం సభలో ఏర్పాటు చేసే హెల్త్ క్యాంపులను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సర్పంచులు శుక్రవారం సభ నిర్వాహణకు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షలు పూర్తయ్యేంతవరకు పిల్లలను కచ్చితంగా ప్రతిరోజు బడికి, ప్రత్యేక తరగతులకు పంపించాలని కోరారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, శిశువులకు అన్నప్రాసన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ పురం మాధవి, ఉపసర్పంచ్ వేముల శేఖర్, సిడిపిఓ నర్సింగారాణి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ భద్రత విభాగం కార్యదర్శి గోపాల్ రెడ్డి మృతి : డిజిపి సంతాపం



రాష్ట్ర పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, ప్రస్తుత భద్రత మరియు ఆరోగ్య భద్రత విభాగాల కార్యదర్శి ఆల గోపాల్ రెడ్డి (80) శుక్రవారం నాడు మరణించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నానక్‌రామ్‌గూడలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చేరిన ఏ .గోపాల్ రెడ్డి, అంకితభావంతో పనిచేసి ఐపిఎస్ అధికారిగా ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం గత 20 ఏళ్లుగా భద్రత మరియు ఆరోగ్య భద్రత విభాగాల కార్యదర్శిగా ఆయన సేవలం దిస్తున్నారు. గోపాల్ రెడ్డి ఆరోగ్య భద్రత పథకం ద్వారా సిబ్బందికి మెరుగైన వైద్యం అందేలా చూడటంతో పాటు భద్రత స్కీం క్రింద గృహ రుణాలు, పిల్లల విదేశీ విద్య వంటి అంశాల పర్యవేక్షణలో ముఖ్య భూమిక పోషించారు. 80 ఏళ్ల వయసులోనూ, అనారోగ్యం బారిన పడే వరకు ఆయన తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించడం విశేషం. శ్రీ గోపాల్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి. శివధర్ రెడ్డి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్న డిజిపి వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

## నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము గంగుల కమలాకర్ కు లేదు...

**నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలి...**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్....**



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని , తాను సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక , పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు శనివారం రోజున గుగ్గిల రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించలేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం , దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని , ఇది ఆయన సిగ్గుమాలినతనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిల్లపు ఇంటిపై, వాసాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని , భయపడ్డారన్నారు. . గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో.. దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు నీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు. గుగ్గిళ్ళపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని నీలాగా భూమాఫీయాను ప్రోత్సహించి, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని.. ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు మానుకొని మూసుకొని కూర్చొని ఉండాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను రాజకీయంగా బొంద పెట్టడమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వం లో, బిజెపి పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తావో చూస్తామని, మేము సవాల్ విసురుతున్నమనీ, ఈ సవాలుకు నువ్వు కట్టుబడి ఉండు నీకు దమ్ముంటే గెలిచి చూపించు, నువ్వు ఎలా గెలుస్తావో మేము చూస్తామని సవాల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశాం, కేవలం డబ్బుకు నీ ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజావిశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు.

## శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**హిందువులు ఆరాధించే దైవం చత్రపతి శివాజీ మహారాజ్**
**సాహసానికి, స్వాభిమానానికి నిలువెత్తు రూపం ఛత్రపతి శివాజీ మహారాజ్**
**శివాజీ మహారాజ్ పాటించిన ధర్మనిరతి, సర్వమత సమభావన నేటికీ ఆచరణీయమని, వారు చూపిన బాట తరతరాలకు స్ఫూర్తిదాయకం**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20

మల్కాజిగిరి, వినాయకనగర్లో మరాఠా యోధుడు హిందువులు ఆరాధించే దైవం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం సామాజిక కార్యక్రమాలను శ్రీరామ యువసేన గ్రూప్ సభ్యులు నిర్వహించారు.. ప్రధానంగా.. శ్రీరామ యువసేన గ్రూప్ సభ్యులు టిల్లు యాదవ్, సంతోష్ గౌడ్, అనిల్ చారి, సాయబు చిన్నయ్య, అలీ శ్రీనాథ్, గణేష్ గౌడ్, రాహుల్, సుంకోజు తరుణ్ తేజ, మహేష్, బండిరాల సాయి, బండిరాల శ్రీనివాస్, కేతావత్ రతన్ సింగ్, కేతావత్ సాయి చరణ్, జంగిలి శివకుమార్, మురారి,సాయి గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పిచరు అనంతరం స్వీట్లు లడ్లు కాలనీలో పంచారు



# ముంబయిలో షూటింగ్..
## చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టిన ప్రభాస్



'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు.

"నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్‌ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని.

'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నాను""పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన్' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను"

"అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష్' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి 'మీరు మాములు వాళ్లు కాదండీ' అన్నాడు" అని ప్రభాస్ గుర్తుచేసుకున్నారు.

'మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన 'వర్షం' డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.

# రూ.10 కోట్లు చెల్లించండి.. రణ్‌వీర్‌సింగ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ మరోసారి బెదిరింపులు



బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ కు వరుస బెదిరింపులు రావడం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఉదయం మరోసారి బెదిరింపులు వచ్చాయి. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఓ వ్యక్తి నటుడికి వాయిస్ నోట్ పంపినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. అమెరికాలో రిజిస్టర్ అయిన నంబర్ నుంచి ఈ వాయిస్ నోట్ వచ్చినట్లు సమాచారం. దీనిపై ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంబంధిత అమెరికా దర్యాప్తు సంస్థలను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కూడా బాలీవుడ్ ప్రముఖులకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి కొందరు సెలబ్రిటీలకు వాట్సప్‌లో వాయిస్ నోట్ పంపాడు. తన డిమాండ్‌లను అంగీకరించకపోతే సిబ్బంది అందరినీ హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. "మీ మేనేజర్ దగ్గర నుంచి మీ వద్ద పనిచేసే వ్యక్తిగత సిబ్బంది వరకూ అందరి వివరాలు మాకు తెలుసు. వారు కుటుంబాలతో ఎక్కడ నివసిస్తున్నారో కూడా తెలుసు. మా టార్గెట్ వాళ్లే. వాళ్లకు ఏం జరగకముందే మీరు మారండి" అని ఆడియో పంపాడు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో వృషకర్మ



కథానాయకుడు నాగచైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ సినిమాని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఓ గ్లింప్స్ విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు మొదలవ్వగా.. మార్చి తొలివారంలో దీన్ని విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ గ్లింప్స్‌తోనే ఈ చిత్ర కథా ప్రపంచాన్ని.. దాని స్కేల్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయనున్నట్లు తెలుస్తోంది. దీనితోనే విడుదల తేదీపైనా స్పష్టత ఇచ్చే అవకాశముందని తెలిసింది. చైతన్య ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించనున్నారు. దక్ష అనే ఆర్కియాలజిస్ట్‌గా మీనాక్షి అలరించనుంది. దీనికి అజనీశ్ లోక్‌నాథ్ సంగీతమందిస్తున్నారు.

# మిస్టిక్ థ్రిల్లర్ కథలో!

ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని ఆవిష్కరించే కథ... అందులో అబ్బురపరిచే ఫాంటసీ అంశాలు, భక్తి కోణం, థ్రిల్లింగ్‌గా సాగే కథనం... ఇలాంటి మేళవింపుతో కూడిన మిస్టిక్ థ్రిల్లర్ సినిమాలు ఈ మధ్య ప్రేక్షకుల మనసుల్ని గెలుస్తున్నాయి. 'విరూపాక్ష' మొదలుకొని పలువురు కథానాయకులు ఈ తరహా కథలతో విజయాల్ని సొంతం చేసుకున్నారు. కల్యాణ్‌రామ్ కొత్త సినిమా కూడా మిస్టిక్ థ్రిల్లర్ కథతోనే రూపొందనున్నట్టు తెలుస్తోంది. కల్యాణ్‌రామ్ తదుపరి సినిమా ప్రముఖ రచయిత శ్రీకాంత్ విస్సా దర్శకత్వంలో రూపొందనుంది. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమాని పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధమవుతోంది. రచయితగా మంచి పేరున్న శ్రీకాంత్ విస్సా దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిదే. ఆయన విభిన్నమైన మిస్టిక్ థ్రిల్లర్ కథతో, భారీస్థాయి సినిమాని రూపొందించనున్నట్టు తెలుస్తోంది. విజువల్‌గా



ప్రత్యేకమైన అనుభూతిని పంచే సినిమాల్ని ఇష్టపడుతున్న ప్రేక్షకుడి అభిరుచుల్ని దృష్టిలో ఉంచుకునే శ్రీకాంత్ విస్సా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు.



# రెండు విధాలుగానూ అవమానాలే!

హిందీ భాషపై మంచి పట్టు ఉన్నప్పటికీ బాలీవుడ్‌లో తన సినీ ప్రయాణం అనుకున్నంత సులభంగా సాగలేదంటోంది హీరోయిన్ రెజీనా. దక్షిణాదికి చెందిన ఈ తార తెలుగు సినిమాలతోపాటు పలు హిందీ, తమిళ చిత్రాలతోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రెజీనా హిందీ చిత్రసీమలోని కెరీర్ గురించి పలు విశేషాలను పంచుకుంది. "నేను దక్షిణ భారత నటిని. అయినప్పటికీ హిందీ చాలా బాగా మాట్లాడేదాన్ని. బాలీవుడ్ కెరీర్ ప్రారంభంలో నాకు కొన్ని సవాళ్లు ఎదురయ్యాయి. చాలామంది నన్ను మాటలతోనే కాదు.. చేతలతోనూ అవమానించిన సందర్భాలున్నాయి. అప్పుడు హిందీ భాషపై నాకున్న పట్టు నన్ను ప్రత్యేకంగా నిలబెట్టింది. కానీ, అలాంటి పరిస్థితుల్లో సినిమాలను ఎంచుకోవడం చాలా కష్టంగా ఉండేది. తక్కువ ప్రాధాన్యత ఉండే పాత్రలు వచ్చేవి.



# ఎవరూ ఊహించని పాత్రలో రష్మిక.. వైరలవుతోన్న న్యూస్!

వరుస విజయాలతో అలరిస్తున్నారు నటి రష్మిక. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోతూ మల్టీటాలెంటెడ్ అని నిరూపించుకుంటున్నారు. ఇప్పుడు ఆమె తర్వాత ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కాక్‌టెయిల్ 2' షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ సినిమాలో కృతి సనన్, రష్మిక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి పాత్రల గురించి బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్త అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ చిత్రంలో కృతి రష్మిక స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ట్రయాంగిల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది.

హోమీ అదజానియా దర్శకత్వంలో 'కాక్‌టెయిల్ 2' రానుంది. జనవరి 31న ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. ఇది ఎంతో ప్రత్యేకంగా నిలవనుందని ఆ సందర్భంగా దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. షాహిద్ ఇందులో ఇప్పటివరకూ చూడని పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. 2012లో దీపికా పదుకొణె, దయానా, సైఫ్ అలీఖాన్‌లు నటించిన 'కాక్‌టెయిల్' చిత్రానికి సీక్వెల్‌గా 'కాక్‌టెయిల్ 2' రానుంది.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,ఫిబ్రవరి,21,2026

# మత్తు పదార్థాలు వల్ల కలిగేటువంటి అనర్థాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహనను కల్పించినారు చింతలపూడి పోలీస్




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 20**

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు జంగారెడ్డి గూడెం ఏఎస్పీ శ్రీమతి సుస్మిత చింతలపూడి లోని పీఎంశ్రీ జడ్పీ హై స్కూల్ లో విద్యార్థినీ, విద్యార్థులకు, మత్తు పదార్థాల నివారణ కొరకు, సైబర్ క్రైమ్, పోస్కో యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

చింతలపూడి ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఎస్.ఐ. సతీష్ కుమార్ విద్యార్థు లలో పెరుగుతున్న విద్యా భారం, కుటుంబ ఒత్తిడులు, మరియు సైబర్ మోసాల నుండి మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు కింది అంశాలపై వివరించారు.

మత్తు పదార్థాలు వల్ల కలిగేటువంటి అనర్థాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహనను కల్పించినారు

ఒత్తిడిని జయించడానికి సరైన సమయ పాలన, ధ్యానం మరియు క్రీడల ఆవశ్యకతను వివరించారు.

సోషల్ మీడియా వినియోగంలో అనామక సందేశాలు, ఫేక్ జాబ్ ఆఫర్లు మరియు వ్యక్తిగత డేటా పంచుకునే విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండా లని హెచ్చరించారు.

పిల్లల రక్షణ కోసం ఉన్న పోకసో చట్టం యొక్క నిబంధనలు, ఉల్లంఘనకు శిక్షలు, మరియు బాధితులు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టత ఇచ్చారు.

విద్యార్థులు ఏదైనా సమస్యను ఎదుర్కొంటే, డయల్ 112 లేదా స్థానిక పోలీస్ అధికారులను నేరుగా, ధైర్యంగా సంప్రదించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆత్మ విశ్వాసం, చట్టం పట్ల గౌరవం పెంచడం లక్ష్యంగా జరిగింది. విద్యార్థులు ఆసక్తిగా పోలీస్ అధికారులను ప్రశ్నలు అడిగి సందేహాల ను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పీఎంశ్రీ జడ్పీ హై స్కూల్ ప్రధాన ప్రిన్సిపాల్ బి విజయ భారతి ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాచర్ల తాసిల్దార్ తో సమావేశం నిర్వహించిన ఎయిర్పోర్ట్ టీం సభ్యులు





**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 20**

ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ టీం సభ్యులు శుక్రవారం నాడు మాచర్ల తాసిల్దార్ ఆఫీస్ నందు మాచర్ల ఎమ్మార్వో బి కిరణ్ కుమార్ ను కలిసి మాచర్ల మండల పరిధిలోని పశు వేముల , చింతల తండా, నాగులవరం, విజయపురి సౌత్ గ్రామాలలో ఉన్న ఎకరాలు 800.00 సెంట్ల భూమిని విమానాశ్రయానికి ప్రతిపాదించడం జరిగింది. విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూముల విషయమై శుక్రవారం సమావేశం నిర్వహించారు.

విమానాశ్రయానికి కేటాయించిన భూమి వర్గీకరణ , ప్రైవేటు భూములు, అసైన్డ్ భూమి , రోడ్లు, ఎన్ ఎస్ పి కాలువకు సంబంధించిన భూములు మొదలగు వాటిపై తాసిల్దార్ కిరణ్ కుమార్ తో చర్చించారు.

సదరు విషయంపై రెవిన్యూ రికార్డులు, ఎఫ్. ఎం. బి .లు సమగ్రంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపబడనుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ కు సంబంధించిన వివిధ శాఖల సంబంధించిన అధికారులు సిబ్బంది మరియు మాచర్ల మండల సర్వే శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారులు ,గ్రామ సర్వేయర్ లు పాల్గొన్నారు.

# కన్నాపురం లో ఆరోగ్య శిబిరంలో లక్ష రూపాయలు ఔషధాలు పంపిణీ




**కొయ్యలగూడెం మండలం కన్నాపురం జడ్పీ హైస్కూల్లో రోగులకు ఔషధాలు పంపిణీ చేస్తున్న వాసవి ఫ్రెండ్స్ దీపావళి సభ్యులు.**

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 20,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల, కన్నాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో లక్ష రూపాయల విలువైన ఔషధాలు రోగులకు పంపిణీ చేసినట్లు వాసవి ఫ్రెండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ పేర్కొంది. వాసవి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రం హాస్పటల్ వారిచే ఎనిమిది విభాగాలలో వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కంటి సంబంధిత రోగులకు పరీక్షల నిర్వహించడంతోపాటు వారికి శస్త్ర చికిత్సల నిర్వహణకు ఏలూరు పంపిస్తున్నామన్నారు. వాసవి ఫ్రెండ్స్ వలన కన్నాపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపకారాలు, ప్రయోజనాలు చేకూరుతున్నాయని కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీఎపెడా డైరెక్టర్ (ఇండియా) గొడవర్తి.విద్యాసాగర్ పేర్కొన్నారు. స్కానింగ్, ఈసీజీ, కాన్సర్ పాప్ స్మీర్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో 450 మందికి పైగా రోగులను పరీక్షించి వారికి ఔషధాలు పంపిణీ చేసినట్లు తెలిపారు, హై స్కూల్ లోని 10వ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించి పరీక్ష సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీఎపెడా డైరెక్టర్ (ఇండియా) గొడవర్తి.విద్యాసాగర్ , కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది, ఎలక్ట్రికల్ లైన్ మెన్ సుబ్బారావు, మరియు సిబ్బంది, వాసవి ఫ్రెండ్స్ దీపావళి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ సర్వేల నుండి వీఆర్వోలకు సర్వేర్లకు మినహాయింపు ఇవ్వాలి-తా హసిల్దార్ దామోదర్ రెడ్డికి వీఆర్వోల వినతి




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 20:**

స్వర్ణ గ్రామ సర్వేల నుండి గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ సర్వేలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఒంటిమిట్ట మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధికారులు శుక్రవారం తాహసిల్దార్ దామోదర్ రెడ్డికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ స్వర్ణ గ్రామం నందు జరుగుతున్న సర్వేల నుండి వీఆర్వోలకు మినహాయింపు ఇవ్వాలని కోరారు జిల్లా జిఎస్డబ్ల్యు అధికారికి ఎంపీడీవోలకు స్వర్ణ గ్రామ సర్వేలలో మినహాయింపు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ ఆచరణలో అమలు కాలేదు అన్నారు. పంచాయతీ సెక్రటరీలు గ్రామ రెవెన్యూ అధికారులకు ఈ సర్వే వర్క్ పట్టాలరు పాస్ పుస్తకాలు కేవైసీ ద్వారా పట్టారు పాసుపుస్తకాలు పంపిణీ ఉన్నప్పటికీ అధిక కష్టాలు యు ఎఫ్ ఎస్ సర్వేలు పింఛన్లు పింఛన్ల పంపిణీలో కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు గ్రేడ్ 1234 వారు డిడి పోలుగా చెప్పుకుంటున్న డిజిటల్ అసిస్టెంట్ లాగిన్ నందు యు ఎఫ్ ఎస్ సర్వే నిమిత్తం కేటాయించిన కష్టాల సంఖ్య వారు కొంతమంది వారికి కేటాయించడం జరుగుతుందన్నారు స్వర్ణ గ్రామం నందు ప్రతి ఒక్క సారి ఎన్టీఆర్ భరోసా పించన్ తప్పనిసరిగా కేటాయిస్తున్నారన్నారు. ఉదయం 9 గంటలకే వీఆర్వోలు సర్వేర్లు ఫీల్డ్ కు వెళ్లాల్సి రావడంతో బయోమెట్రిక్ ద్వారా హాజరుకు అవకాశం లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సుబ్బారెడ్డి అంజి నికిత తదితరులు పాల్గొన్నారు

# సుస్థిర అభివృద్ధి ద్వారా పర్యావరణ నిర్వహణ సాధ్యం

**- సమాజం, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ యొక్క మూడు స్తంభాలు**

**- పునరుత్పాదక శక్తి వినియోగం, అటవీ సంరక్షణ, గ్రీన్ హౌస్ వాయువుల తగ్గింపు పర్యవరణ హితం - ప్రొఫెసర్ కె. వీరభద్రం**






**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,ఫిబ్రవరి21**

విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఆటోనమస్) బోటనీ విభాగం ఆధ్వర్యంలో "సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ద్వారా పర్యావరణ నిర్వహణ" అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించబడింది. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ప్రొఫెసర్ కె. వీరభద్రం, అడ్జంక్ట్ ప్రొఫెసర్,

పర్యావరణ శాస్త్ర విభాగం, ఆంధ్రా యూనివర్సిటీ, విశదీకరణాత్మకంగా ప్రసంగించారు.

విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ,

సస్టైనబుల్ డెవలప్‌మెంట్ యొక్క మూడు స్తంభాలు సమాజం, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ, 5 'పి' లు పీపుల్, ప్లానెట్, ప్రాస్పెరిటీ, పీస్, పార్ట్నర్‌షిప్; వాతావరణ మార్పుల ప్రభావాలు వేడి తరంగాలు, తుఫానులు, కరువు, సముద్ర మట్టం పెరుగుదల, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ స్థాయిలు; భారతదేశంలోని జాతీయ మిషన్లు, పునరుత్పాదక శక్తి వినియోగం, అటవీ సంరక్షణ, గ్రీన్ హౌస్ వాయువుల తగ్గింపు వంటి **ఉపశమన చర్యలు;**

**కార్బన్ క్రెడిట్లు మరియు కార్బన్ ఫుట్ ప్రింట్;**

విద్యార్థులకు పర్యావరణ బాధ్యత మరియు స్థిరమైన అభివృద్ధి పై అవగాహన కల్పించే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమం ప్రశ్నోత్తర సమావేశంతో మరియు ధన్యవాదాలతో ముగిసింది. బోటనీ విభాగాధిపతి డా. కె. మాణిక్య కుమారి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. ఎం. పద్మ సుందరి మరియుడా.ఎన్. నాగరాజు సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.సి. బోటనీ, జూలజీ మరియు అగ్రికల్చరల్ సైన్స్ విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు డా. రామ్ కుమార్, శ్రీనివాస్ గారు, మణికంఠ గారు పాల్గొన్నారు. అతిథి ఉపన్యాసకుడిని సత్కరించారు. ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపాల్డా.సిస్టర్ హేమ, ఆఫీస్ సూపరింటెండెంట్ సిస్టర్ మేరీ బోటనీ విభాగం నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందించారు.

# తక్షణ విడుదలకు ప్రెస్ నోట్




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 20**

చింతలపూడి మహిళా మార్ట్‌లో రూ.48 లక్షల భారీ అవినీతి సమగ్ర ఎంక్వైరీ చేయాలి తొలగించిన వివో ఏ ఈదర సరితను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం.

ఎమ్మార్వో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

వెలుగు వివోఏల మరియు మెప్మా ఆర్పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాషిణి డిమాండ్ , లో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం సుమారు రూ.48,00,000 పెట్టుబడితో ప్రారంభించిన మహిళా మార్ట్ ప్రస్తుతం అవినీతి, నిర్లక్ష్యం, మరియు అక్రమాల కేంద్రంగా మారింది. వేలాది మహిళలు తమ కష్టార్జిత డబ్బును నమ్మకంతో పెట్టుబడిగా పెట్టగా, ప్రస్తుతం మార్ట్‌లో కేవలం రూ.4,00,000 విలువైన సరుకులు మాత్రమే ఉండటం అత్యంత అనుమానాస్పదం మరియు తీవ్రమైన ఆర్థిక అక్రమాలకు నిదర్శనం.

సుమారు రూ.44,00,000 విలువైన సరుకులు మరియు నిధులు ఎక్కడికి వెళ్లాయో ఇప్పటివరకు ఎటువంటి లెక్కలు చూపకపోవడం మహిళలతో జరిగిన ఘోర మోసం. మహిళలకు లాభాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం అధికారుల వైఫల్యం మరియు బాధ్యతారాహిత్యం.

మహిళలు అవసరాల కోసం మార్ట్‌కు వచ్చినప్పటికీ సరుకులు లేకపోవడంతో వెనుదిరిగి వెళ్తున్నారు. ఇది మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, ప్రభుత్వంపై మరియు వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే చర్య.

అదేవిధంగా గణిజర్ల గ్రామానికి చెందిన వివోఏ ఈదర సరితను రాజకీయ ఒత్తిళ్లతో అక్రమంగా తొలగించేందుకు కుట్ర జరుగుతోంది. అనుమతి లేకుండా కొత్త గ్రామ సంఘాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధం. అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం తీవ్రంగా ఖండించదగిన విషయం.

ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న అవినీతి మరియు అక్రమాలను తక్షణమే బయటపెట్టి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి.

**వెలుగు వివోఏల ఆర్పీల సంఘం ప్రధాన డిమాండ్లు:**

- మహిళా మార్ట్‌లో రూ.48 లక్షల పెట్టుబడులపై విజిలెన్స్ లేదా ఉన్నత స్థాయి విచారణ జరపాలి
- రూ.44 లక్షల నిధుల మాయం పై బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- మహిళలకు రావలసిన లాభాలను వెంటనే చెల్లించాలి
- మహిళా మార్ట్‌ను తక్షణమే పునరుద్ధరించాలి
- వివోఏ ఈదర సరిత అక్రమ తొలగింపును వెంటనే నిలిపివేయాలి
- బాధ్యులపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే, వెలుగు వివోఏల సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు, మరియునిరసనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. మహిళల హక్కుల కోసం చివరి వరకు పోరాటం చేస్తాము. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వీఎస్ఎన్ నారాయణ మెప్మా అర్పిల సంఘం అధ్యక్షులు ఝాన్సీ కార్యదర్శి కృష్ణవేణి రాజేశ్వరి కుమారి , వివో ఏల సంఘం మండల అధ్యక్షులు సిహెచ్ వసంత కార్యదర్శి పద్మ కోశాధికారి సుమలత సురేష్ ఆమెని కృష్ణకుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి జోరు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నాయకత్వంలో రోడ్లకు మహర్దశ



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 20,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గంలో ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై అధ్వాన్నంగా మారిన రహదారులకు ప్రజా నాయకుడు, అభివృద్ధి ప్రేరకుడు అయిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. కోట్ల రూపాయల వ్యయంతో పలు గ్రామాలను అనుసంధానించే ప్రధాన రహదారులను నూతనంగా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు, "మాటలు కాదుడ మట్టి మీద ముద్ర వేయడం ముఖ్యం" అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం మాత్రమే కాకుండా, వాటికి వేగవంతమైన పరిష్కారం చూపించడం ద్వారానే నిజమైన ప్రజా నాయకత్వం వెలుగులోకి వస్తుందని ఆయన తన కార్యచరణ ద్వారా నిరూపిస్తున్నారు.

పూర్తి చేసిన ప్రధాన రహదారులు కోట్ల రూపాయల అభివృద్ధి

జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి జొన్నవారిగూడెం రోడ్డు

రూ. 5 కోట్ల 38 లక్షలతో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

బుట్టాయగూడెం జంగారెడ్డిగూడెం రోడ్డు

దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూసిన ఈ రహదారి రూ. 4 కోట్ల 50 లక్షల వ్యయంతో పూర్తయింది.

చింతలపూడి రావికంపాడు రోడ్డు

రూ. 4 కోట్ల 22 లక్షలతో నిర్మాణం పూర్తి.

బయ్యనగూడెం బొత్తప్పగూడెం రోడ్డు

రూ. 3 కోట్ల వ్యయంతో అభివృద్ధి.

కన్నాయిగూడెం పొంగుటూరు రోడ్డు

రూ. 1 కోటి వ్యయంతో పూర్తి.

వేపులపాడు అంకన్నగూడెం రోడ్డు

రూ. 1 కోటి 16 లక్షలతో నూతన రహదారి నిర్మాణం.

పోలవరం కొయ్యలగూడెం రోడ్డు

రూ. 3 కోట్ల 40 లక్షలతో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించారు.

ములగలంపల్లి - జంగారెడ్డిగూడెం వరకు 4కోట్ల రూపాయలతో రోడ్డు అందుబాటులోకి.

కన్నాపురం నుండి పులిరామన్నగూడెం 3కోట్ల రూపాయలతో రోడ్డుకి మోక్షం .

పందిరిమామిడి గూడెం నుండి ఇనుమూరు వరకు 91లక్షలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

నరసన్నపాలెం నుండి ధర్మారావుపేట 3.10కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మించి అందుబాటులోకి తెచ్చారు.

సున్నపరాల్లపల్లి నుండి గట్టుగూడెం 1.40 కోట్ల రూపాయల తో నూతన్ రోడ్డు నిర్మాణ పూర్తయ్యింది.

బండివారిగూడెం నుండి పుట్రేపు వరకు 1.75కోట్ల రూపాయలతో నూతన రోడ్డు నిర్మాణ పూర్తయ్యింది.

ప్రజల జీవితాల్లో మార్పు

ఈ రహదారుల నిర్మాణంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కు తీసుకెళ్లగలుగుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు ఆసుపత్రులకు చేరుకోవడం సులభమైంది. అత్యవసర సేవలకు వేగం పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం పెరిగింది.

అభివృద్ధి అంటే కేవలం భవనాలు కట్టడం కాదు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరోసారి చాటిచెప్పారు. నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే ఆయన కృషి ప్రతి పనిలో స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రజల హర్షం నాయకుడిపై నమ్మకం

ఇంతకాలం దుర్భరంగా ఉన్న రహదారులు ఇప్పుడు సురక్షితంగా, విశాలంగా మారడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

"ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు"గా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేరు ప్రఖ్యాతులు మరింత పెరుగుతున్నాయి.

పోలవరం నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతుండటానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే గారి దృఢ సంకల్పం, ప్రజల పట్ల ఉన్న అంకితభావమేఅనిస్థానికులుఅభిప్రాయపడుతున్నారు

# వట్టె వారి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల



**(జనసముద్రం న్యూస్ )( నాయక్)ఫిబ్రవరి 20,**

(రాజుపాలెం) మండలం కొత్త బోధనం గ్రామానికి చెందిన వట్టె నరసింహారెడ్డి రమణ గార్ల కుమార్తెలు భవ్య రెడ్డి హర్షిత రెడ్డి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరు శ్రీనివాసరావు మట్టా రెడ్డి బండి కోటి నాగిరెడ్డి వట్టె శివారెడ్డి,పాశం నరసింహారెడ్డి కుంభ వెంకయ్య పత్తిపాటి కోటేశ్వర రావు ఆరుద్ర శ్రీనివాసరావు పిల్లల రామయ్య వేపూరి వెంకటేశ్వరావు , రాంపాటి నరసయ్య భుక్య నాగరాజు నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంపక్రొత్తఎస్సై శ్రీనివాస్‌కు మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.పీబ్రవరితేది 20**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం మంప పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీనివాస్‌ను వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీసుప్రజల మధ్య సమన్వయం మరింత మెరుగుపడి,మండలంలో శాంతి భద్రతలు బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు & డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, మండల ఉపాధ్యక్షులు నర్సీకృష్ణ,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మునిలి నాయుడు, చీడిపాలెం పంచాయతీ సర్పంచ్ శోభన్ బాబు,మండల కార్యదర్శి పెట్ల గాంధీ,పెసా సెక్రటరీ ఉల్లి రాంమూర్తి,భూదరాళ్ళ ఎంపీటీసీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ల వాడకంపై స్పెషల్ డ్రైవ్ ఎస్సై వి. చంద్రశేఖర్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 20,**


ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులతో హెల్మెట్లు కొనుగోలు చేయిస్తున్న ఎస్సై, హెల్మెట్లు వాడని ద్విచక్ర వాహనదారులకు ఎస్సై వి. చంద్రశేఖర్ కౌన్సిలింగ్ ఇచ్చారు, శుక్రవారం సెంటర్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో హెల్మెట్లు ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను స్టేషన్ కి పిలిపించారు. ఈ సందర్భంగా వారికి హెల్మెట్లు వాడకం వలన ఉపయోగాలు గురించి చెబుతూనే మరోవైపు వాటిని అక్కడికక్కడే వాహనదారులతో కొనుగోలు చేయించారు. ఫైన్ విధించడం కంటే హెల్మెట్లు కొనిపిస్తుండడం సత్ఫలితాలను ఇస్తోందని ఉన్నతాధికారుల పరిశీలనలో తేలిందని దీంతో నిరంతర ప్రక్రియగా హెల్మెట్ల వాడకం గురించి కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ అమలు చేస్తామని ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు.

## జిల్లా స్థాయి సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ జట్ల ఎంపిక

**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్ ఫిబ్రవరి 20:**

కృష్ణా జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22 వ తేదీ ఉదయం 9 గంటలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కృష్ణా జిల్లా మహిళలు , పురుషుల టెన్నిస్ బాల్ క్రికెట్ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి యం. నరేంద్ర బాబు శుక్రవారం తెలిపారు.
ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి కృష్ణా జిల్లా జట్టు కు ఎంపిక చేసి వచ్చే నెల 7 తేదీన ప్రకాశం జిల్లా సంతనూతలపాడు లో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు పంపడం జరుగుతుందని నరేంద్ర తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఎంపిక సమయానికి ఆధార్ కార్డుతో హాజరుకావాలని ఆయన కోరారు. సమాచారం కోసం 9441812694 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని నరేంద్ర తెలిపారు.

## అభివృద్ధే జూలకంటి మంత్రం ..! టీడీపీ యువ నాయకులు గౌతమ్



**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 20**

అభివృద్ధే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంత్రమని టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక వినాయకుని గుట్టలోని 28, 29 వార్డులలో ఆయన పర్యటించారు. రూ. 1 కోటి, 39 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు.
అనంతరం స్థానిక ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., వినాయకుని గుట్టలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజలు చూస్తున్నారన్నారు. గత వైసీపీ పాలనలో ఈ ప్రాంతాన్ని పట్టించుకునే నాథుడే లేరని.., దోచుకో.., పంచుకో.. దాచుకో అన్న తంత్రంతో పిన్నెల్లి సోదర్లు పాలన సాగించారని విమర్శించారు. కూటమి అధికారంలో వచ్చిన మొదటి రోజు నుంచే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్దుల పరుగులు పెట్టించేందకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వారి శాశ్వత విద్యా దాన ట్రస్ట్ కి విరాళం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 20 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత విద్యా దాన ట్రస్ట్ కి శుక్రవారం హైదరాబాద్ వాస్తవ్యులు మారెళ్ళ వెంకటరమణ దంపతులు రూ. 1,00,000/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు దాతను అభినందించి విరాళం బ్రాండును అందజేశారు.

## షటిల్ టోర్నమెంట్ కు లక్ష రూపాయలు విరాళం అందజేసిన ఓం ప్రకాష్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 20 ద్వారకాతిరుమల.**

ద్వారకా స్పోర్ట్స్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ కు రూ.1,00,000/-విరాళంగా అందజేసిన యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ నిర్వాహకులకు చెక్కును శుక్రవారం అందజేశారు. క్రీడలకు ప్రోత్సాహం అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఓం ప్రకాష్ కి నిర్వాహకులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషబాబు, అశోక్, సుధాకర్ తదితరులున్నారు.

## చిన్నారులపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన సదస్సు




**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై.యుగంధర్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంస్థ (ఆర్ బిఎస్ కె) అధికారిణి డాక్టర్ హిమబిందు సూచనల మేరకు గన్నవరం ఎన్ జి ఓ హోం నందు చిన్నారుల పై లైంగిక దాడుల నివారణకు అవగాహనా సదస్సు నిర్వహించారు.
ఈ సందర్బంగా జరిగిన సదస్సు లో గన్నవరం మండల వైద్య అధికారిణి డాక్టర్ సృజన మాట్లాడుతూ, చిన్నారులపై లైంగిక దాడులు జరగడానికి మత్తు పదార్థాలు, అశ్లీల దృశ్యాలు కీలక ప్రభావం చూపుతున్నాయని, వాటిని నివారించేందుకు అవగాహన కల్పించడం కీలకం అని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి దీవెన మాట్లాడుతూ, పిల్లలను శారీరకంగా, మానసికంగా ఇలాంటి దురాగతాల ను ఎలా ఎదుర్కోవాలి అనేది అర్దమయ్యేలా వివరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ కె రత్నకుమారి, పిల్లలకు తల్లిదండ్రులతో ఉండే సాన్నిహిత్యం, వారి ప్రవర్తనే పిల్లల మంచి తీర్చిదిద్దుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో రత్నకుమారి,అనంత్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,, పోలీసు శాఖ, విద్యాశాఖ అధికారులు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బాబు వస్తే బాక్సైట్ వస్తుంది:భారత్ ఆదివాసీ పార్టీ



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్,పీబ్రవరితేది 20**

పాడేరు అల్లూరి జిల్లాబాబు వస్తే బాక్సైట్ వస్తుందని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుని ఉద్దేశించి వాఖ్యానించారు. మళ్లీ తెరపైకి బాక్సైట్ అనే కథనంపై రాజబాబు స్పందిస్తూ గతంలో బాబు వస్తే జాబు వస్తుందని ప్రకటించికొన్న తెదేపా ఇప్పుడు బాబు వస్తే బాక్సైట్ వస్తుందని ప్రకటించుకోవాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పటినుండి ఏజెన్సీలో గల బాక్సైట్ గనులపై బాబుకన్నుపడిందని,కేంద్రప్రభుత్వంలోభాగస్వామ్యం గా ఉన్న తెదేపా, జనసేన పార్టీల ఆదివాసీ నాయకులు ఆదివాసీలకు ఏమి చెబుతారని, మన్యంలో ఆరు బ్లాకుల్లో 615 మిలియన్ టన్నుల బాక్సైట్ ఉన్నదని, 1980లోనే బాక్సైట్ నిల్వల గురించి జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ఇచ్చినప్పటి నుండి ప్రభుత్వాలు బాక్సైట్ తవ్వాలని చూస్తున్నాయని, కొన్ని పార్టీలు1981, 82లలో కేడి పేటలో అల్యూమినియం ఫ్యాక్టరీ పెట్టాలని డిమాండ్ చేసాయని,పార్టీలు ముసుగులు కప్పుకొని వస్తుంటాయని, ఆదివాసీలు జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితిలలో పీసా గ్రామసభ తీర్మానాలు చేయవద్దని, బాక్సైట్ మైనింగ్ కోసమే కాదు మిని మైనింగ్ మీద కూడా గ్రామసభ తీర్మానాలు అనుకూలంగా చేయవద్దని, ఒక్కసారి గ్రామసభ తీర్మానం అయితే ఏమి చేయలేని పరిస్థితి వస్తుందని, ఉదాహరణకు చింతపల్లి మండలం తెరపల్లి గ్రానైట్ క్వారీ అని, అలాగే కొయ్యూరు మండలం బకులూరు రంగురాళ్ళ క్వారీ అని,త్వరలో జికె వీధి మండలం పెదవలసమండలండొకులూరులోప్రజాభిప్రాయసేకరణ జరగనుందని, ప్రజాభిప్రాయసేకరణలో గ్రామస్తులు వ్యతిరేకించాలి లేదంటే లేటరైట్ తవ్వకాలు జరుగుతాయని హెచ్చరించారు.ఎటువంటి మైనింగ్ తవ్వకాలు జరగవని అధికారులు చెప్పడం అనుమానాలకు తావిస్తుందని, మా ప్రభుత్వంలో ఎటువంటి మైనింగ్ తవ్వకాలు జరగవని అధికార కూటమి నాయకులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమంలో భారత్ ఆది ఆదివాసీ పార్టీ నాయకులు పండా క్రిష్ణమూర్తి, అబ్బాయిరెడ్డి, వెంకటరెడ్డి, పోతురాజు, దొర పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్ను ప్రారంభించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 20 ద్వారకాతిరుమల.**





ద్వారకాతిరుమలలో ఎం.ఈ.ఓ ఆఫీస్ దగ్గర ద్వారకా స్పోర్ట్స్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ను రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ...
**ఈ యాంత్రిక జీవనంలో క్రీడలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయన్నారు.**
గ్రామీణ ప్రాంతంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.
క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా బ్యాడ్మింటన్ ఆటపైమరింతమందికి మక్కువ పెరుగుతుందన్నారు.
ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జి కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషబాబు, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్, గువ్వల మావుళ్ళు,నాయకులు,కార్యకర్తలు,నిర్వహణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కల్తీ నెయ్యి అంశం పక్కదారిపట్టించేందుకే హెరిటేజ్‌పై దుష్ప్రచారం: టిడిపి నాయకుడు మాదిగాని గురునాథం

- **ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం**
- **బ్లూ మీడియా తప్పుడు కథనాలపై ఢిల్లీ హై కోర్ట్ మందలించిన వైసిపి నాయకులకు బుద్ధి రాలేదు**
- **ప్రజలు అన్నీ గమనిస్తున్నారుఉ మరోసారి బుద్ది చెప్పటం ఖాయం**
- **హెరిటేజ్‌పై దుష్ప్రచారం ఆపాలంటూ హెచ్చరిక**




**విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్**

తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో ఆ అంశం పక్క దారి పట్టించేందుకు స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం కల్తీ నెయ్యి వ్యవహారంలోకి కావాలనే నారా భువనేశ్వరి నడుపుతున్న హెరిటెజ్ సంస్థ పై వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి నాయకుడు మాదిగాని గురునాథం మండిపడ్డారు.
వైసిపి నాయకులు హెరిటెజ్ సంస్థ పై చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తూ శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో టిడిపి నాయకుడు మాదిగాని గురునాథం మీడియా సమావేశం నిర్వహించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**
వైయస్సార్‌సీపీ నేతల ఆరోపణలు “దొంగే దొంగ అని అరుస్తున్నట్లు” ఉన్నాయని విమర్శించారు. స్వార్థ రాజకీయ లాభాల కోసం వైసిపి నాయకుడు బొత్స సత్యనారాయణ, మీడియా దృష్టి ఆకర్షించేందుకు హెరిటేజ్‌పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మటానికి సిద్దంగా లేరన్నారు. ఈ నెల 14 వ తేదీన బ్లూ మీడియా పత్రికలో ప్రచురించిన కథనాలను సోషల్ మీడియాలో తొలగించాలని ఢిల్లీ హైకోర్టు చెప్పినా, కోర్టు ఆదేశాలను వైసీపీ బేఖాతరు చేసి... విమర్శలకు దిగుతోందని గురునాథం ఆగ్రహం వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థ రూ.100 కోట్ల పరువు నష్టం దావా కూడా దాఖలు చేసినట్లు తెలిపారు. శాసనమండలిలో వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపించమంటే... వాకౌట్ చేస్తూ బయటకు వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు.
.హెరిటేజ్ సంస్థను నారా భువనేశ్వరి సుమారు 33 సంవత్సరాల క్రితం కేవలం రూ.4 కోట్ల పెట్టుబడితో ప్రారంభించగా, ఈ సంస్థ 4 వేల కోట్ల టర్నోవర్‌తో ఎదిగి, దాదాపు మూడు లక్షల మంది పాడి రైతులకు ఆదాయ వనరుగా నిలుస్తోందన్నారు. నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, 300 మందికి పైగా నిపుణులతో ఉత్పత్తుల పరీక్షలు నిర్వహించే పారదర్శక వ్యవస్థగా హెరిటేజ్ నిలిచిందని వివరించారు
హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేని సంస్థలను కలిపి చూపిస్తూ వైయస్సార్‌సీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బోలే బాబా మిల్క్ ప్రొడక్ట్స్ కు హెరిటేజ్‌తో సంబంధం వుందని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదే విధంగా ఇందాపూర్ సంస్థకూ హెరిటేజ్‌తో ఎలాంటి సంబంధం లేదని, ఆ సంస్థ ప్రతినిధులే స్పష్టంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. హెరిటెజ్ సంస్థ తొమ్మిది రాష్ట్రాల్లో పారదర్శకమైన ఉత్పత్తులతో ముందుకెళ్తోందని వివరించారు. వైసిపి హయంలో బ్లూ మీడియా భారతి సిమెంట్స్ వంటి సంస్థలకు అనుకూలంగా వ్యవహరించిన విషయాలు అందరికీ తెలిసినవేనని అన్నారు. వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలకు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారని... ఏపీలో వైసీపీ మనుగడ సాగించలేదని గురునాథం దుయ్యబట్టారు.సీఎంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పారదర్శక పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.
ఈ మీడియా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి, టిడిపి క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్ పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా అడవి జంతువుల స్వైర విహారం నిద్ర అవస్థలో అటవీ అధికారులు

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20**

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు రెవెన్యూ గ్రామ పొలిమేర పొలాలలోని తీగులకొండ తీగల తిప్ప క్రింద ఉన్న ఎస్టీ గ్రామాలు చెంచువారు నివాసముంటున్న గ్రామ సమీపంలో 20/02/2026 సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో చెంచు మహిళలు బహిర్భూమి కొరకు ఎస్టీ కాలనీ సమీపంలోని చెట్ల ఆపు చూసుకొని బహిర్ భూమి కొరకు వెళుతుండగా ఎలుక బంటిని గుర్తించిన మహిళలు లబోదిబోమంటూ కేకలు వేయగా ఎస్టీ కాలనీలోని పురుషులు భారీ కర్రల చూపిస్తూ ఎలుకబంటిని బెదరగొట్టి పారిపోయేటట్లు చేయగా మరల మాటు వేసుకొని గృహాల సమీపానికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు గుర్తించిన మహిళలు భయాందోళనలో తెలుపుతున్నారు
సంబంధిత అటవీ శాఖ అధికారులు ఎలుకబంటిని పట్టుకొని ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా చూడాలని సమీపంలో ఉన్న ఎలుక బంటిని గుర్తించిన వారు తెలుపుతున్నారు ఓబులవారిపల్లి మండల వ్యాప్తంగా వై కోట గ్రామ పొలాలలో పది రోజుల క్రితం ఒకరిని ఎలుక బండి దాడి చేసి గాయపరచగా వారం రోజుల క్రితం ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లె గ్రామ పొలిమేర పొలాలలోని ఒకరిని తీవ్రంగా గాయపరచి నేటికీ తిరుపతి ప్రైవేటు వైద్యశాలలో ఐసియు లో చికిత్స పొందుతున్నారు



ఓబులవారిపల్లిమండలం మంగళంపల్లి కడియాలపల్లె సమీపంలో ఒకరిని ఎలుకబంటి దాడి చేసి స్వల్ప గాయాలు పాలు చేసినది.ఓబులవారిపల్లి మండల వ్యాప్తంగా ఎన్ని ఎలుక బంటి,లు స్వేర విహారం చేస్తున్నాయో అటవీ అధికారులు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్ , ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 20,**

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ లో సుగాలి సాలమ్మ మహిళలకు సీఎం రిలీఫ్ ఫండ్ లక్ష రూపాయల చెక్ ను రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్ , ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్, చేతుల మీదుగా ఆమెకు అందజేశారు.
కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గారావు , పార్లమెంట్ అధ్యక్షులు స్వామ్ల నాయక్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరి సోదరులకు శుభాకాంక్షలు

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 20,**



ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 19వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగాపోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకురాలు శాప్ డైరెక్టర్ కొవ్వాసు.

జగదీశ్వరి, నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికత, నియమ నిష్టలు, దాతృత్వం, పరస్పర సహకారం వంటి మహోన్నత విలువలకు ప్రతీక అని శాప్ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి, పేర్కొన్నారు.

నెల రోజులపాటు ఉపవాస దీక్షలు పాటించడం ద్వారా స్వీయ నియంత్రణ, సహనం, వినయం పెంపొందుతాయని, ఇది మనిషిలోని చెడు ఆలోచనలనుతొలగించిమంచిమార్గంలోనడిపిస్తుంద ని ఆయన తెలిపారు. ఉపవాసం కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా మనసును, ఆత్మను శుద్ధి చేసుకునే ప్రక్రియ అని చెప్పారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనేందుకు రంజాన్ మాసం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. పేదల పట్ల కరుణ చూపడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి సద్గుణాలు ఈ పవిత్ర మాసం ద్వారా బలపడతాయని పేర్కొన్నారు. జకాత్, ఫిత్రా వంటి దాతృత్వ కార్యక్రమాల ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు.

రంజాన్ ప్రతి మనిషిలో మానవత్వాన్ని మేల్కొలిపే గొప్ప పర్వదినమని, దేశంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.

నియోజకవర్గంలోని ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రతి ఇంటిలో సంతోషం, సమృద్ధి నిండాలని, ప్రార్థనలు అందరి జీవితాల్లో శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# భక్తులకు“.. సురక్షితంగా శివయ్య దర్శనం కలిగించిన డిపార్ట్మెంట్ల వారికి డీఎస్పీ ఘన సత్కారం..!!

**- కోనలకి వెళ్లిన.. “శివ భక్తులకు“.. ఎటువంటి ఆటంకం రాకుండా, అనుకున్న సమయంలోనే శివ దర్శనం కలిగించి..! సహరించిన అన్ని డిపార్ట్మెంట్ వారిని ఘనంగా సత్కరించిన రేణిగుంట డివిజన్ డి.ఎస్.పి వారు..!..**

**- అన్నదాతలు మరియు గ్రామ పెద్దలు.. “డి.ఎస్.పి“.. ని ఘనంగా సత్కరించడం..!!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 20 జనసముద్రం న్యూస్**



అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం, వై కోట గ్రామానికి చెందిన గుండాలకోన మరియు చిట్వేలి మండలం కు చెందిన వెంకట్రాచపల్లి ఎంద్రకాయ గుండాలకోనకు కని విని ఎరగని, విధంగా శివ భక్తులు కోనలకి రావడం జరుగుతున్నది..

వారికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అనుకున్న గడియల్లో సూర్యుడు అస్తమించక ముందుగానే దర్శన భాగ్యం కల్పించి సురక్షిత ప్రాంతాలకి చేరవేసే తట్టు పోలీస్ యంత్రాంగం తగుచర్యలుతీసుకునివారికిసహాయంగా గ్రామంలోని అన్నదాతల్ని మరియు గ్రామ పెద్దలు, గుడి ధర్మకర్తలు మరియు సచివాలయం సిబ్బంది ని, ఆర్టీసీ డ్రైవర్లని మరియు అటవీ శాఖ సిబ్బందిని ఏపీఎండిసి లో పనిచేస్తున్న పదిమంది సిబ్బందిని సహాయ సహకారాలతో దృఢ సంకల్పంతో ఎటువంటి ఆపదలో రాకుండా భక్తునికి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకుని వారిని సురక్షిత ప్రాంతాలకు చేరినందుకు.. తిరుపతి జిల్లా రేణిగుంట డిఎస్పి వారు వీరి అందరికీ రివార్డ్స్ మరియు సత్కారాలతో రైల్వే కోడూర్ రెడ్ వుడ్ పార్కులో ( ఎర్రసందనం పార్కు) సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది..

**ఈ సమావేశంలో రేణిగుంట డివిజన్ డిఎస్పి వారు మాట్లాడుతూ** ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా సురక్షిత ప్రాంతాలకు భక్తులు చేరవేసినందుకు, సహరించిన అన్ని డిపార్ట్మెంట్ల వారికి గ్రామ పెద్దలకు మరియు విలేకరులకి.. పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది..

ఈ కార్యక్రమంలో దాదాపుగా 100 మందికి పైబడి సహకారాలు అందించిన ప్రతి ఒక వ్యక్తి హాజరవ్వడం జరిగిందంటూ చెప్పుకొచ్చారు..

# క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ ఉపవాస లక్ష్యం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,**

**- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (జనసముద్రం న్యూస్, ),ఫిబ్రవరి, 20:**

ఇస్లాం మూల స్తంభంలో జకాత్ ముఖ్యమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా. రాష్ట్రమైనాటి నాయకులు నయీమ్ ఖురేషి అన్నారు. గురువారం రాత్రి స్థానిక ఓల్డ్ డిపో ఏరియాలో సైద్ తాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు.

**అనంతరం నయీమ్ ఖురేషి మాట్లాడుతూ** క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యమని, ఇస్లాంలో నమాజు, ఉపవాసం,హాజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని అన్నారు.

సంపూర్ణ వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదన నుండి రెండున్నర శాతం జకాత్ చెల్లించడం అవశ్యకమని, దీని ద్వారా నిరుపేదలకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైతే కడుపునిండా తిని, తన పొరుగువారి ఆకలితో అలమటించి పట్టించుకోకుండా ఉంటాడో, అతను ముస్లిం కాదని మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు మనకు ఆదర్శమన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలో నే పవిత్ర ఖురాన్ అవతరించిందని, రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారన్నారు.

ఈ కార్యక్రమంలో జల్లేపల్లి కాశీవిశ్వానందం,



ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా

ఉదయ్ కుమార్, షరీఫ్, జహీర్, రంజాన్ ఖాన్, లడ్డు, సైద్ తాజుద్దీన్, పాషా, ఇక్బాల్ ఖురేషి, ఎండీ జహీర్ ,సీనియర్ జర్నలిస్టు ఎండీ వాహబ్, జమీల్, ఫరీద్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్స్ పరిధిలో కాంట్రాక్టు కార్మికులకు బి కేటగిరి వేతనాలు చెల్లించాలి

## . డైరెక్టర్ ఆపరేషన్ కు వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (జనసముద్రం న్యూస్, ), ఫిబ్రవరి 20:**

సింగరేణిలోపనిచేస్తున్న కొత్తగూడెం, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్స్ పరిధిలోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాలు జీవోలోని బి కేటగిరి వేతనాలను

చెల్లించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- AITUC గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ ఎల్ వి సూర్యనారాయణ కి ప్రతినిధి బృందం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇతర సంఘాల ను కలుపుకొని అనేక పోరాటాలను చేస్తున్న విషయాన్ని



సింగరేణి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ వారికి వినతిపత్రం అందిస్తున్న ఏఐటియుసి నాయకులు

గుర్తు చేశారు. సింగరేణి వ్యాపితంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపదలకు, యాజమాన్యం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల, రామగుండం, కొత్తగూడెం మున్సిపాలిటీలు కార్పొరేషన్స్ గా మారిన నేపథ్యంలో సింగరేణిలో కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చెల్లిస్తున్న సి కేటగిరి వేతనాల స్థానంలో బి కేటగిరి వేతనాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. దీని ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు రూ. 674/- , సెమీస్కిల్డ్ కార్మికులకు రూ. 760/-, స్కిల్డ్ కార్మికులకు రూ. 893/-, హైలీ స్కిల్డ్ కార్మికులకు రూ. 981/-, సెక్యూరిటీ గార్డులకు రూ. 893/- లు చెల్లించవలసి ఉన్నదని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే యాజమాన్యం, లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి ఎస్వి రమణమూర్తి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కృష్ణ ఫర్, నాయకులు ఎం చంద్రశేఖర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

## ఐటిడిఏ పీఓ బి రాహుల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగా సీతారాములు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: (జనసముద్రం న్యూస్, ), ఫిబ్రవరి 20:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని ఐటీడీఏ పీవో రాహుల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి , జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్గౌరవఅధ్యక్షులు నాగా సీతారాములు ఆకాంక్షించారు.

ఇటీవల ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఫెడరేషన్ కప్ రెజ్లింగ్ పోటీలలో, ఢిల్లీలో జరిగిన కేలో ఇండియా ట్రైబల్ సెకండ్ ఫేస్ రెజ్లింగ్ పోటీలలో ఏ.వెంకటప్రసాద్ 97 కేజీల విభాగములో కె. నవీన్ 100 కేజీల విభాగం లో పాల్గొని అంతర్జాతీయ క్రీడాకారులతో పోటీపడి సత్తా చాటి బెస్ట్ ర్యాంకులో నిలిచి ఖేలో ఇండియా జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీ హుస్సేన్ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓ బి రాహుల్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి,జిల్లారెజ్లింగ్అసోసియేషన్గౌరవఅధ్యక్షులునాగాసీతారాములును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వారిని అభినందించిన పిఓ రాహుల్, నాగా సీతారాములు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలలో సైతం పతకాలు గెలుపొంది అంతర్జాతీయ పోటీలలో సైతం ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని చాటాలని, యువతీ, యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తికనబరచాలని,ప్రతిభవంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తామని వారు సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ పసుపులేటి వీరబాబు, జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రతినిధి ఇ.మొగిలి, సుదర్శన్ క్రీడాకారులు పాల్గొన్నారు

# బలభద్రపురంలో విషాద వాతావరణం కన్నీటి వీడ్కోలుతో

## బుంగా రామారావుకు అంతిమ యాత్ర

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఫిబ్రవరి:20**




తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ సర్పంచ్ బుంగా రామారావు ఆకస్మిక మరణంతో గ్రామంతా విషాదవాతవరణం నేలకొంది.నిన్నటివరుకు చాలా చురుకుగ్గా ఉన్న వ్యక్తి హఠత్తుగా మృతి చెందండంతో అందరూ షాక్ గురైయ్యారు.రామారావు అంతిమ యాత్రలో గ్రామ ప్రజలు కన్నీటి వీడ్కోలుతో భారీగా పాల్గొన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆయనకు తుదివీడ్కోలు పలుకుతూ భావోద్వేగానికి గురయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు బుంగా రామారావుకు నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామ అభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు.

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా బుంగా రామారావు గుర్తుండిపోతారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ సానుభూతిని తెలిపారు.

గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ప్రజల మన్ననలు పొందిన బుంగా రామారావు మరణం బలభద్రపురానికి తీరని లోటుగా మారింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ ప్రజలంతా ప్రార్థిస్తూ భావోద్వేగంతో నివాళులు అర్పించారు.

# తాహసిల్దార్ రమాదేవికి మోడీ చిత్రపటాన్ని అందజేస్తున్న బిజెపి నేతలు.

## ప్రభుత్వ కార్యాలయాలకు మోడీ చిత్రపటాలు అందజేత.



**దొనకొండ ఫిబ్రవరి 20 జనసముద్రం :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాస్ ల సూచనలతో దొనకొండ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటాలను దొనకొండ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు రొడ్డ వెంకట్రావు,ప్రకాశం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొలుత తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ బి రమాదేవికి అందజేయడం జరిగింది, తదనంతరం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో, గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో, ఉపాధి హామీ కార్యాలయంలో, వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయడం జరిగింది,

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతురాజు వెంకట్రామయ్య, ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు దయ్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి, ఐదుగురి అరెస్ట్

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 20 / జనసముద్రం న్యూస్ :**

మండలంలోని చిన్నకొండెపూడి గ్రామ శివారులో శుక్రవారం ఎస్సై రామ్ కుమార్ సిబ్బందితో కలసి ఆకస్మికంగా పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుండి రూ. 2,700 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.


నిందితులపై కేసు నమోదు చేశామని, వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

# వృద్ధుడు మృతి

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 20 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన మాణిక్యం వీర్రాజు (75) అనే వృద్ధుడు గురువారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో తన ఇంటి వద్ద మెట్లు దిగుతున్న సందర్భంలో కాలుజారి రోడ్డుపై పడడంతో చెవి నుండి రక్తం రావడంతో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శుక్రవారం ఉదయం 12:30 గంటల సమయంలో మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దొరబాబు కన్నుమూత



**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 20 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. దొరబాబు (53) గురువారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. గోకవరం మండలం రంపఎర్రం పాలెంలోని తన స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జెఇఇ మెయిన్స్‌లో శ్రీ మహతి విద్యార్థుల ప్రభంజనం

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 20 / జనసముద్రం న్యూస్ :**

ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్ (జనవరి సెషన్-1) ఫలితాల్లో కాటవరం శ్రీ మహతి పాఠశాల విద్యార్థులు ఘనవిజయం సాధించారు. కోరా శివరామకృష్ణ 98.20 శాతం, ఇందుకూరి ప్రత్యూష 96.98 శాతం, గద్దే దేవి శ్రీ 90.20 శాతం, మెడసాని షణ్ముఖ ప్రియ 90.10 శాతం, సుమారు ఎనిమిది మందికి పైగా విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించే అవకాశం ఉందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను, అధ్యాపక బృందాన్ని యాజమాన్యం అభినందించింది.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**( జనసముద్రం న్యూస్, ) ఫిబ్రవరి 20 టేక్మాల్**



మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రమైన టేక్మాల్ ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేసి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా. జిల్లా విద్యాధికారిగా బి లిఖిత,జిల్లాగిరిజనసంక్షేమఅభివృద్ధి అధికారిగా సుమ, మండల విద్యాధికారిగా మమిత, ఉపాధ్యాయులుగా అశ్విని, తోటి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన అందించారు.

పర్యవేక్షకుడిగా హాస్టల్ వార్డెన్ యాదయ్య, హాస్టల్ టీచర్స్, మారుతి నరేందర్ కృష్ణ ప్రసాద్ రెహానా సరిత ఫాతిమా సంగీత శారద సోనీ తదితరులు ఉన్నారు.

## మహిళలకు మోసం చేశారంటూ టీడీపీ మహిళా నేతలకు వైఎస్సార్‌సీపీ బహిరంగ సవాల్

## "సూపర్ సిక్స్" అమలు శూన్యం ఇంటింటికీ వచ్చి బకాయిలు చెల్లించండి అంటూ నందిక ప్రమీల సవాల్.

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఫిబ్రవరి:20

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో ఎన్నికల ముందు మహిళా శక్తి పేరుతో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు నందిక ప్రమీల తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా "సూపర్ సిక్స్" పథకాలలో ముఖ్యమైన ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి అమలు కాలేదని ఆరోపించారు.

అనపర్తి మాజీ శాసనసభ్యుడు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ, "మీరు విసిరిన సవాల్‌ను మేము స్వీకరిస్తున్నాం. ఇంటింటికి వెళ్దాం కానీ అక్కడే సూపర్ సిక్స్ బకాయిలు చెల్లించే సిద్ధతతో రండి" అని ప్రమీల స్పష్టం చేశారు.

లెక్కలు చెబుతున్నాయంటూ ప్రశ్నలు

ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఆడబిడ్డ నిధి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 20 నెలలుగా ఒక్క రూపాయి కూడా జమ చేయలేదని విమర్శించారు. దీంతో ప్రతి మహిళకు ఇప్పటికే రూ.30,000 బకాయి పడిందని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3,000 ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడంతో ప్రతి




నిరుద్యోగికి రూ.60,000 బకాయి ఉందన్నారు. అదే విధంగా 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి నెలకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, 20 నెలల లెక్కన ప్రతి అర్హుడికి రూ.80,000 బకాయి పడిందని తెలిపారు.

**మహిళల నమ్మకానికి ద్రోహమా?**

మునుపటి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమ్మఒడి, డ్వాక్రా సున్నా వడ్డీ, వృద్ధాప్య పెన్షన్లు నిరంతరం అందాయని, ఇప్పుడు మహిళా శక్తి పేరుతో ఓట్లు సాధించి అదే మహిళలను మోసం చేయడం కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. డ్వాక్రా మహిళల సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేయడం మహిళల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు.

గొల్లల మామిడాడ ఘటనపై స్పందన

పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బిడ్డకు పెన్షన్ ఇప్పించలేకపోయిన కూటమి నేతలు సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు కోల్పోయారని ప్రమీల ఆరోపించారు.

"గ్రామంమీరుచెప్పండిఅక్కడేబకాయిలు చెల్లించండి" ఏ గ్రామం నుండి ప్రారంభించాలనేది తేదీ, సమయం మీరే నిర్ణయించండి. ఇంటింటికి వెళ్లినప్పుడు అర్హులైన లబ్ధిదారులకు సూపర్ సిక్స్ పథకాల బకాయిలు వెంటనే చెల్లించేలా అధికారులతో సిద్ధంగా రావాలని సవాల్ విసిరారు. లేదంటే మహిళా శక్తి అన్న నినాదం వట్టి మాటగానే మిగిలిపోతుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పెదపూడి మండలం వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు కడియాలు భూలక్ష్మి, రాజుపాలెం పెద్దాడ గ్రామ సర్పంచ్‌లు గుత్తుల పుష్పావతి, డోకుబుర్ర మీనాక్షి పాల్గొన్నారు.

"ప్రజల తరఫున పోరాడే నాయకుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి రావాల్సిన అవసరం లేదు. మా స్థాయిలోనే చర్చకు సిద్ధం. సంకల్పం ఉంటే రండి, లేకపోతే మహిళా శక్తి నినాదం వట్టి ప్రచారంగా మిగిలిపోతుంది" అని వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు స్పష్టం చేశారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సాకారం చేయాలి: బాలు నాయక్

చింతపల్లి మండలం, ఫిబ్రవరి 20
జనసముద్రం న్యూస్ ప్రతినిధి :

తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సాకారం చేయాల్సిన బాధ్యత అందరిదని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని నాగార్జునసాగర్ హైవే గోడకొండ్ల వెంకటేశ్వర (మాల్) మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు.



ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

గాంధేయవాది, తెలంగాణ ఉద్యమ తొలి తరపు నేతగా బాపూజీ చేసిన త్యాగాలు, ప్రజాస్వామిక స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను ఆదర్శంగా తీసుకుని సంక్షేమ పథకాలు అమలు చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గోడకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు. అతిథులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. పండ్ల పంపిణీ, భోజన వసతి ఏర్పాటు చేశారు.

## తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కర్మన్ఘాట్ ఎల్బీనగర్ ఆఫీసులో సేవాదళ్ ఆఫీస్ జన్మదిన వేడుకలు.






జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారు జన్మదినసందర్భంగా సే ఎస్సీవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర సేవల అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి జన్మదిన సందర్భంగా 2023లో సేవాదళ్ బాధ్యతలు తీసుకొని ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రతి ఒక్క అసెంబ్లీ వైస్ గా సేవాదళ్ వాలంటీర్స్ నియమించి ఎమ్మెల్యేలు గెలుపు కొరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పటిష్టం చేసి గెలుపు కొరకు పనిచేసిన అలాగే ఎంపీ ఎలక్షన్లో ప్రతి ఒక్క పార్లమెంటు వైస్ గా ఇన్చార్జి నియమించి ఎంపీలు గెలుపు కొరకు సేవాదళ్ రాష్ట్రవ్యాప్తంగా పనిచేసి 8 స్థానాలు గెలుపొందారు రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమం ప్రతి ఒక్క కార్యక్రమం తీసుకోండి ప్రజా ప్రభుత్వం ఇవాళ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్క కార్యక్రమంలో సన్న బియ్యం గాని ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు బిల్లు రైతు రుణమాఫీ మరెన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఇంద్రమ్మ రాజ్యంలో 5 లక్షల ఇల్లు కట్టుకున్నటానికి అలాగే రాబోయే రోజులు ఇంకెన్నో కార్యక్రమాలు చేస్తారని స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య గారు బోనగిరి ఎమ్మెల్యే కుంభమ అనిల్ కుమార్ రెడ్డి వారి నాయకత్వంలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుపు ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులు లోక్ దాస్ ఉప్పలయ్య యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పుట్ట శివకుమార్ బత్తిని జితేందర్ ప్రకాష్ శ్రీనివాస్ జల్తారాజు రాజు గౌడ్ సురేందర్ రాజశేఖర్ అంకం రాజేష్ మహిళా జిల్లా నాయకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా దేవరంగుల కవిత నియామకం

జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 20

భువనగిరి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలుగా దేవరంగుల కవిత ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా నియమించినందుకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ గారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అలాగే నాకు ఇచ్చిన బాధ్యతను నమ్మకంగా మరింత ఉత్సాహంగా పనిచేస్తా నని నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలిపారు.



## గొల్ల గూడెం లో వ్యభిచార ముఠా గుట్టురట్టు చేసిన భీమడోలు సిఐ ఎస్సై

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 20 ద్వారకాతిరుమల.



సమాజంలో అనైతిక కార్యక లాపాలను అరికట్టే దిశగా పోలీసులు చర్య తీసుకున్నారు. ద్వారకా తిరుమల మండలం గొల్ల గూడెం గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార కేంద్రాన్ని భీమడోలు సిఐ మరియు ద్వారకా తిరుమల ఎస్సై తమ సిబ్బందితో కలిసి ఒక నివాసంపై అకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో పంచవ నాగమణి (42), భర్త సునీల్. ఈమె తన స్వగృహం లోనే విటులను రప్పించి ఈ అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అక్కడ ఉన్న ఇద్దరు విటులను , ఒక బాధితురాలిని కస్టడీలోకి తీసుకున్నారు.

నిందితురాలిపై సంబంధిత సెక్షన్ల కింద ద్వారకా తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు.బాధితురాలికి తదుపరి కౌన్సెలింగ్ మరియు రక్షణ కల్పించారు.గ్రామాల్లో ఇటువంటి అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు.

మీ పరిసరాల్లో ఎక్కడైనా అను మానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా లేదా అసాంఘిక కార్యక లాపాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుదామని భీమడోలు ఇన్స్పెక్టర్ యు .జే విల్సన్ ద్వారక తిరుమల ఎస్ ఐ టి. సుధీర్ తెలిపారు.

## అవధుల్లేని అభివృద్ధే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం..! టీడీపీ యువ నాయకులు గౌతమ్



జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 20:

కూటమి ప్రభుత్వ హయంలో మాచర్ల నియోజకవర్గ పరిధిలో అవధుల్లేని అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్రమిస్తున్నారని టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక 27వ వార్డులోని రెహ్మానియా మసిజిద్ వీధిలో రూ. 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ముందుగా ముస్లీం సోదర్లతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., స్థానిక మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని వివరించారు. మౌళిక వసతుల కల్పనకు గతంలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచర్లకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని వెల్లడించారు. కుప్పంతో సమానంగా నియోజకవర్గానికి నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ముస్లీ పెద్దలు పాల్గొన్నారు.

## కార్డ్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు ఎనలేనివి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఫిబ్రవరి 20;



కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు ఎనలేనివని మాచర్ల మండల విద్యాశాఖ అధికారులు కే. కోటేశ్వరరావు,అల్లి సురేష్ అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష మోడల్ ప్రశ్నా జవాబు పత్రాన్ని మాచర్ల ఎంఈఓ1 కే.కోటేశ్వరరావు, ఎంఈఓ-2 అల్లి సురేష్ చేతుల మీదుగా ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా గ్రామాలలో బాలబాటల పాఠశాలలు ఏర్పాటు చేయించి బాలబాట ఉపాధ్యాయుల ద్వారా దళిత,పేద విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను ఉచితంగా అందిస్తూ,ఆర్థిక సహాయం చేస్తూ, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ మోడల్ ప్రశ్న జవాబు పత్రాన్ని తయారు చేసి వారికి అవగాహన చేయటం జరుగుతుందని, దానిలో భాగంగానే పల్నాడు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మోడల్ ప్రశ్న,జవాబు పత్రాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు అవగాహన చేస్తున్నామన్నారు.

ఈ అవకాశాన్ని దళిత పేద, విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ దళిత పేద విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్, మాచర్ల మండల బాలబాట ఎస్ సి ఓ కుక్కమూడి యాకోబు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమ ను సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20: డిండి :-



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని పిఎం శ్రీ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా తలకొండపల్లి మండలంలోని కోరింతకుంట తండాలోని సరి కల్చర్ రిసోర్స్ సెంటర్ ను సందర్శించారు. వ్యవసాయ వృత్తి విద్య ఉపాధ్యాయుడు బయ్యసందీప్ సమక్షంలో విద్యార్థులకు పట్టుపురుగు జీవిత చరిత్ర పట్టు తయారీ విధానం మల్బరీ తోట పెంపకం వాటి గురించి సెంటర్ నిర్వాహకుడు శక్రు నాయక్ విద్యార్థులకు వివరించాడు. ఈకార్యక్రమంలో వ్యవసాయ వృత్తి విద్యా ఉపాధ్యాయుడు సందీప్,బిచ్చయ్య,ఎన్ఎన్ విజయ్ కుమార్,రమా,రుంషా, రమేష్,సోమయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాచర్ల తహసిల్దార్ బి కిరణ్ కుమార్ తో సమావేశం నిర్వహించిన ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టీం సభ్యులు



జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 20

ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ టీం సభ్యులు శుక్రవారం నాడు పల్నాడు జిల్లా మాచర్ల తహసిల్దార్ ఆఫీస్ నందు మాచర్ల ఎమ్మార్వో బి. కిరణ్ కుమార్ ను కలిసి మాచర్ల మండల పరిధిలోని పశు వేముల , చింతల తండా, నాగులవరం, విజయపురి సౌత్ గ్రామాలలో ఉన్న ఎకరాలు 800.00 సెంట్ల భూమిని విమానాశ్రయానికి ప్రతిపాదించడం జరిగింది. విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూముల విషయమై శుక్రవారం సమావేశం నిర్వహించారు. విమానాశ్రయానికి కేటాయించిన భూమి వర్గీకరణ , ప్రైవేటు భూములు, అసైన్డ్ భూమి , రోడ్లు, ఎన్ ఎస్ పి కాలువకు సంబంధించిన భూములు మొదలగు వాటిపై తాసిల్దార్ కిరణ్ కుమార్ తో చర్చించారు. సదరు విషయంపై రెవిన్యూ రికార్డులు, ఎఫ్.ఎం.బి లు సమగ్రంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నిరులియజపంపబడనుంద తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ కు సంబంధించిన వివిధ శాఖల సంబంధించిన అధికారులు సిబ్బంది మరియు మాచర్ల మండల సర్వేయర్ శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ లు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram